SRI VAIJAYANTI

वेदोऽखिलो धर्ममूलम्



CENTENARY CELEBRATIONS OF VEDAGAMA PATHASALA, TIRUMALA

SRIVAIJAYANTI

HON. EDITOR

Dr. I. V. Subba Rao, I.A.S.,

EXECUTIVE OFFICER

T. T. Devasthanams, Tirupati


EDITOR

Professor S.B.Raghunathacharya

DIRECTOR GENERAL

S. V. Institute of Higher Vedic Studies

T.T.Devasthanams, Tirupati



CENTENARY CELEBRATIONS OF

SRI VENKATESWARA VEDAGAMA PATHASALA

Tirumala Tirupati Devasthanams, Tirupati

1999


SRTIVAIJAYANTI

SOUVENIR

Centenary Celebrations of
SRI VENKATESVARA VEDAGAMA PATHASALA
DHARMAGIRI, Tirumala

July 5-8, 1999

Copies : 5,000



Hon. Editor & Publisher
Dr. I.V.SubbaRao, I.A.S.
EXECUTIVE OFFICER
T. T. Devasthanams, Tirupati

Editor
Professor S. B. Raghunathacharya
DIRECTOR GENERAL
S. V. Institute of Higher Vedic Studies
T.T.Devasthanams, Tirupati

Cover Art by ***Sri Dutt***

Cover printed and Laser typeset by
ANNAPURNA GRAPHICS
53, R.S. Gardens, Tirupati ✆ : 30184

Printed at
Tirumala Tirupati Devasthanams Press
TIRUPATI

INVOCATION

श्रीवेङ्कटेशं लक्ष्मीशमनिष्टघ्नमभीष्टदम् ।
चतुर्मुखेरतनयं श्रीनिवासं भजेऽनिशम् ॥


विना वेङ्कटेशं न नाथो न नाथः
सदा वेङ्कटेशं स्मरामि स्मरामि ।
हरे ! वेङ्कटेश ! प्रसीद ! प्रसीद !
प्रियं वेङ्कटेश ! प्रयच्छ ! प्रयच्छ !


UNSELFISHNESS


मोघमन्नं विन्दते अप्रचेताः
सत्यं ब्रवीमि वध इत्स तस्य ।
नार्यमणं पुष्यति नो सखायं
केवलाघो भवति केवलादी ॥

-ऋ.सं. 10.117.6

The unwise man obtains foodgrains to little purpose; I tell you the truth, it is as good as his death. He feeds neither a friend nor a comrade. And one who eats all by himself sins all by himself.









శ్రీమతే వేంకటేశాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీకార్య ప్రవర్తకులైన చిన్నజీయంగార్ శ్రీరంగరామానుజ జీయర్స్వామి వారి

మంగళాశాసనము

శ్రీ వేంకటాద్రి నిలయః కమలాకాముకః పుమాన్,
అభంగుర విభూతిర్నః తరంగయతు మంగళమ్.
యో నిత్య మచ్యుత పదాంబుజయుగ్మరుక్మ-
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురో ర్భగవతోஉస్య దయైక సింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే.

తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ప్రభృతులైన దేవస్థానాధికారులు - శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాలకు శతాబ్దీ మహోత్సవమును, తదనుబంధముగా వేదాగమశిల్పశాస్త్ర చర్చయు జరుపడము పరమ సంతోషావహము.

భారతీయులకు వేదమే మూల ప్రమాణము. ఐహిక – పారలౌకికములైన ఐశ్వర్యములు, అపవర్గమనెడు మోక్షము వీనికి కావలసిన ఉపాయములను తెలుపుట వలన వేదమునకు వేదమని పేరు వచ్చినదని పెద్దలు చెప్పెదరు. 'ప్రత్యక్షేణాను-మిత్యా వా యస్తూపాయో, న బుధ్యతే, యత్తం విదన్తి వేదేన తస్మాద్వేదస్య వేదతా' అను ప్రాచీన శ్లోకము ఇచ్చట అనుసంధింపదగును. ప్రత్యక్షము అనుమానము అను రెండు ప్రమాణములచేత ఏ పురుషార్థోపాయము తెలుసుకొనుటకు వీలుకాదో, అట్టి ఉపాయమును, జనులు ఏ వేదముచేత(మాత్రము) తెలుసుకొంటున్నారో, ఆ వేదమునకు, అందుచేత , వేదత్వము వచ్చినదని దీనికి అర్థము.

అటువంటి వేదము ఒక పురుషునిచేత నిర్మింపబడనిదగుటవలన అపౌరుషేయ మగును. రఘువంశాది కావ్యములు కాళిదాసాది పురుషులచేత నిర్మింపబడినట్లు లోకులు చెప్పుచున్నట్లు, వేదమును ఒక పురుష నిర్మితముగా ఎవరూ చెప్పనందువలన వేదము అపౌరుషేయమే అని నిర్ణయించినారు మన పూర్వులు.

వేదము భగవంతునివలే నిత్యము. భగవంతుడగు శ్రీమన్నారాయణుడు, జగత్సృష్టి చేయుటకై చతుర్ముఖ బ్రహ్మను మొట్టమొదట సృజించి అతనికి వేదమును ఉపదేశించినట్లు శ్వేతాశ్వతరోపనిషత్తు, 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై' అని తెలుపుచున్నది.

వేదము అసంగతమైన విషయమును తెలుపదు గనుక నిర్దోషము అనబడుచున్నది. ఒకడు ముత్తెపు చిప్పను చూపించి, 'ఇది వెండి' అనినట్లైతే, ముత్తెపు చిప్ప వెండికానందువలన ఈ వాక్యము అసంగతార్థకమగును. ఈ వాక్యమునకు ఈ దోషము వక్తయొక్క భ్రమము లేదా వంచన అనే దోషముచేత వచ్చినది. వేదమునకు ఒక వక్త లేనందువలన అసంగతార్థకత్వదోషము దానికి లేదు. అందుచేత వేదము నిర్దోషము.

వస్తుతత్త్వమును ఆలోచించినయెడల, భగవంతుడు కూడ వేదమునకు నిర్మాత కాడు. లోకసృష్టి అనాది. ఒక్కొక్క కల్పారంభమునందును శ్రీమన్నారాయణుడు పూర్వకల్పమునందు ఉండిన వేదానుపూర్విని స్మరించి, అట్లే చతుర్ముఖునికి ఉపదేశించుచున్నాడట. క్రొత్తగా వేదమును నిర్మించుట లేదు, వేదానుపూర్విని మార్చుటయు లేదు- అని వైదికుల సిద్ధాంతము.

ఈ వేదము కర్మకాండము బ్రహ్మకాండము - అని రెండుగా విభజింపబడుచున్నది. కర్మకాండము - సకల దేవతాంతర్యామియగు శ్రీమన్నారాయణునియొక్క ఆరాధన రూపములైన యాగ దాన హోమాదులను దెలుపుచున్నదనియు, బ్రహ్మకాండము ఆ భగవంతునియొక్క స్వరూప రూప గుణ చేష్టాదులను దెలుపుచున్నదనియు శ్రీ వైష్ణవాచార్యులు తెలుపుచున్నారు.

ఇట్లు అపౌరుషేయమై నిత్యమై నిర్దోషమైయుండి, భగవన్నారాయణ ప్రతిపాదకమైన వేదము, ఆ భగవదర్చా విగ్రహమునకు చేయవలసిన ప్రతిష్ఠ, ఆరాధన, నిత్య పక్ష మాస సంవత్సరోత్సవములు మొదలైనవానిని తెలుపుచున్నటువంటి శ్రీ పాంచరాత్ర శ్రీ వైఖానసాగమములు, అర్చావిగ్రహాలయాది నిర్మాణమునకు ఉపయోగకరమైన శిల్ప శాస్త్రము ఈ మూడింటియొక్క చర్చలను, తిరుమల తిరుపతి దేవస్థానాధికారులు, పండిత ప్రకాండులను ఆహ్వానించి జరిపించడము అట్లే వేదపాఠశాలకు శతాబ్దీమహోత్సవమును నిర్వహించడము ఎంతయో అభినందించుటకు అర్హమగుచున్నది.

ఈ వేదపాఠశాలలో పూర్వ విద్యార్థిగా, పూర్వోపాధ్యాయునిగా, తాదాత్వికప్రధానాధ్యాపకునిగా నుండిన నేను, ఈ రెండు ఉత్సవములును నిరాటంకముగా పరిసమాప్తిని పొందవలయునని మంగళాశాసనము చేయుచున్నాను. మరియు శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మనః పూర్వకముగా భక్తితో ప్రార్థించుచున్నాను.

శ్రియః కాన్తాయ కల్యాణ నిధయే నిధయేఽర్థినామ్,
శ్రీ వేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్.

* * * *

''ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ధ్యేయం సర్వముముక్షుభిః''

SRI VYASASRAMAM
VYASAPEETAM
VYASASRAMAM [P.O]
Via] Yerpedu. Chittoor Dist [A.P]
Pin Code : 517621



శ్రీవ్యాసాశ్రమము
వ్యాసపీఠం, వ్యాసాశ్రమము.
ఏర్పేడు (మార్గము), చిత్తూరు జి
(ఆం. ప్ర.)
పిన్ : 517 621

Ref.............

Date : 19-5-19

పరమహంస పరివ్రాజకాచార్యైః శ్రోత్రియబ్రహ్మనిష్ఠైః శ్రీవ్యాసాశ్రమ వ్యాసపీఠాధిపతిభిః పూజ్య విద్యానందగిరిస్వామిభిః

తిరుమల తిరుపతి దేవస్థానస్య కార్యనిర్వహణాధికారి మహోదయం ముద్దిశ్య నారాయణస్మరణపూర్వకం ప్రేషితః **సందేశః** !

మహోదయ !

సాదరం భవద్భిః లిఖితం పత్రం అధిగతమ్ ! తిరుమల తిరుపతి దేవస్థానస్య యాజమాన్యే ప్రవర్తమానాయాః శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాలాయాః శతాబ్దిమహోత్సవః 1999 జులై మాసే ప్రచలిష్యతీతి, తస్మిన్ శుభసందర్భే వేదశాస్త్రాగమశిల్ప సదసః ఆయోజనమపి భవిష్యతీతి జ్ఞాత్వా నితరాం సంతుష్టాః స్మః!

'వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః' ఇతి భగవద్వచనమ్! తతశ్చ పరమాత్మజ్ఞానప్రాప్తేః వేద ఏవ ముఖ్యం సాధనమిత్యవగన్తవ్యమ్ ! వేదోక్తస్య ధర్మస్య అధీతి- బోధాచరణ ప్రచారణైః వ్యాప్తిరవశ్యం సంపాదనీయా!

వేదధర్మానుష్ఠానం, వేదవేదాన్త విజ్ఞానంచ ఆత్మతత్త్వావగమద్వారా ఆత్యంతిక దుఃఖనివృత్తేః పరమానందప్రాప్తేశ్చ కారణం భవతి!

తస్మాత్ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకస్య శ్రీనివాసస్య దివ్యానుగ్రహేణ వేదవిద్యా సర్వతోముఖాభివృద్ధిముపైతు ఇతి ఆశాస్మహే!

(పీఠాధిపతీనామనుమత్యా)

Sd\-

(బి. విమలానంద)

Secretary

SRI VYASASRAMAM (Post)

517 621, Chittoor Dist.

శ్రీవ్యాసాశ్రమం
తిథిః : 19-5-99

अवधूत दत्तपीठम्



Avadhoota Datta Peetham

श्री गणपति सच्चिदानन्द आश्रमः

Date : 3-6-99

अवधूत दत्त पीठाधीश्वर - परमपूज्य - जगद्गुरु
श्रीश्रीश्री गणपति सच्चिदानन्द स्वामीजी पूज्यपादानां

आशीस्सन्देशः

पुनरपि श्रीवेंकटेश्वरक्षेत्रे वेदागमशिल्प सदस्समायोज्यत इति, तदपि श्रीतिरुमल क्षेत्रे स्थापितायाः श्रीवेंकटेश्वर वेदपाठशालायाः शताब्द महोत्सवानुबंधितया निरुह्यत इति च श्रुत्वा सम्मोदभरितास्स्मः ।

यस्यैव निश्वासरूपेण वेदास्समुद्भूताः, येनैव ते चतुर्मुखाय प्रथमं स्वयमुपदिष्टाः, येनैव च मत्स्यरूपिणा ते पुनरुद्धृताः स एव परमात्मा अद्य शेषशैलशिखरे श्रीवेंकटेश्वर रूपेण भक्तानुजिघृक्षया विराजतीति निस्संदिग्धम् । सा चानुजिघृक्षा सकल मानव जाते रादिमसाहित्य प्रसाराणां, शिल्पागमादि नाना विद्याशाखा मातृकाभूतानां, वेदानां रक्षणेनैव सफला सपत्स्यतीत्यपि निश्चप्रचम् । ततश्च स एव परमात्मा श्रीतिरुमल क्षेत्र परिपालनाधिकृत सज्जन हृदयानुप्रविष्टस्सन् बहुधा वेदरक्षण प्रणाळिका निर्वहण बद्धादरो दरीदृश्यते ।

तादृश्यामेव प्रणाळिका परंपरायामंतर्भूततया क्षेत्रपरिपालकवर्गेणेदानीं संकल्पितं सदः भगवतो वेंकटेशस्य मनीषापूरकं सत्, तस्यैव वेदरक्षण प्रणाळिकाया मपरो विजयध्वजो भवितु मर्हति ।

कराळेस्मिन् कलिकाले एका वेद पाठशाला शताब्द महोत्सवमनुभुङ्क्ते इत्येतदेव स्वयं महोत्सवात्मकं भवति । स च महोत्सवो वेदागम शिल्प सदःपूर्वक इति, साक्षाच्छ्री वेंकटेश्वर चरण परिपूते श्रीतिरुमल क्षेत्रे संभवतीति च , समुदित स्सर्वो गुणानां गणः ।

सर्वोयं व्यतिकरः सदोनिर्वाहकानां, वेदागम शिल्पाध्यापकाध्येतृ पोषकादीनां समेषां श्रीश्रीनिवास कृपाप्रापको भूयादिति, सभा चेयं गुरु संप्रदाय प्रवर्तकस्य सर्वविद्या समन्वयमूर्तेः श्रीदत्तदेवस्य कृपया सफला भूयादिति च - श्रीदत्त स्मरणं संगता भवामः ।

जयतु गुरु दत्तः ।

SRI SUKA BRAHMA A$HRAM

SRI SUKA BRAHMA ASHRAM (P.O.)
SRI KALAHASTI - 517 640, Chittoor Dist. (A.P.)
(STD 08578 Phone : Off : 62239 Personal : 62543 Hospital : 62921)

दिनाङ्कः : 6-6-99

सन्देशः

तिरुमलधर्मगिरौ विराजमानायाः श्रीवेङ्कटेश्वर वेदपाठशालायाः शताब्दिमहोत्सवः आगामिनि जूलै मासे प्रचलिष्यतीति ज्ञात्वा नितरां हृष्टाः स्मः। तस्मिन् समये भवद्भिरायोजितं वेदागमशिल्पशास्त्रसदः वेदवेदाङ्गादिशास्त्र विज्ञानाभिवृद्ध्यै समुचितां कार्यक्रमप्रणालीं निर्देक्ष्यतीति, तां प्रणालीं अनुसृत्य सर्वकारः, देवस्थानं चानन्तरकरणीयं आयोजयिष्यत इति च विश्वसिमः। सकलकल्याणगुणाकरो भगवान् श्रीवेङ्कटेश्वरः भवद्भिः सङ्कल्पितं कार्यं फलप्रदं करोतु इति सम्प्रार्थ्य विरम्यते।

इति

(ह.)

(श्री श्री श्री स्वामि विद्यास्वरूपानन्दगिरि)
पीठाधिपतिः
श्री शुकब्रह्माश्रमः, श्रीकाळहस्ति





अध्यक्ष लोक सभा

SPEAKER LOK SABHA

Date : 1 June, 1999

MESSAGE


I am happy to learn that the **Sri Venkateswara Veda Pathasala, Dharmagiri - Tirumala** will be celebrating its Centenary Celebrations from 5th to 8th July 1999 at Tirumala.


It is heartening to see that **Sri Venkateswara Veda Pathasala** has produced many eminent Vedic scholars during the last hundred years of its existence and the school is a renowned institution in the field of Vedic propagation.

I pray for many more Centenaries and Jubilees for this Sri Venkateswara Veda pathasala and its endeavour all success.

Sd/-

(G.M.C. Balayogi)





वित्त मंत्री
भारत
नई दिल्ली - 110 001
FINANCE MINISTER
INDIA
NEW DELHI - 110 001


Date : 1-6-199

MESSAGE

It is a great occasion that the **Sri Venkateswara Veda Pathasala Dharmagiri, Tirumala Hills** is celebrating the completion of hundred year of its service to the cause of protection and propagation of Vedic knowledg to the people. I appreciate the services of the Pathasala in training the Vedi scholars and preserving the rich tradition of our country.

I am highly pleased to extend my heartiest greetings and best wishes to the Pathasala on the occasion of its centenary celebrations. I wish the organizers all success on the occasion.

Sd/-
(YASHWANT SINHA)



RAJ BHAVAN
HYDERABAD - 500 041

Date : 21-5-1999

SECRETARY TO GOVERNOR
ANDHRA PRADESH

MESSAGE

The Governor of Andhra Pradesh desires me to convey his best wishes for the success of "**Centenary Celebrations of Sri Venkateswara Veda Pathasala**" to be held from 5th to 8th July, 1999, being organised by **Sri Venkateswara Veda Pathasala, Dharmagiri, Tirumala.**

Yours Sincerely,
Sd/-
(S.P.S. RAJA)

A. MADHAVA REDDY
Minister for Home, Jails, Fire Services
and Cinematography



Off : 237144, 211217
 : Res : 3397645, 3318244
Fax : 040 - 3318244/211217
Hyderabad, A.P., India

Date : 25-5-99

MESSAGE

I am very happy to know that **Sri Venkateswara Veda Pathasala, Dharmagiri, Tirumala Hills** under Tirumala Tirupathi Devasthanams has completed hundred years of service in the cause of protection and propagation of Vedic knowledge. I am also glad that Centenary celebrations of this school are being held at Tirumala with the blessings of His Holiness Sri Sri Sri Jayendra Saraswati of Kanchi Kamakotipeetham.

On this grand occasion I congratulate the organising committee and TTD Board and wish the celebrations every success.

Sd/-

(A. MADHAVA REDDY)

Jnanpith Awardee
Dr. C. Narayana Reddy
M.A. Ph.D., D.Litt
CHAIRMAN
Andhra Pradesh State Cultural Council
Government of Andhra Pradesh
Kalabhavan, Hyderabad - 500 004.
Phone : (O) 214603 (R) 3548451
Fax : (O) 214603



జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
డాక్టర్ సి. నారాయణరెడ్డి
ఎం ఏ పి హెచ్ డి డి లిట్
అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళాభవన్, హైదరాబాదు - 500 004
ఫోన్ (ఆ) 214603 (ఇ) 3548451
ఫాక్స్ (ఆ) 214603

Date : 25-5-99

MESSAGE

The greatest contribution of India to the World is the Vedic Lore. The four Vedas are the most ancient scriptures of this holy land and they are sacred repositories of knowledge both material and spiritual.

Sri Venkateswara Veda Pathasala, Dharmagiri of the Tirumala Tirupathi Devasthanams has been rendering magnificent service for the protection and propagation of the Vedic knowledge. It is a matter of great satisfaction to learn that the Pathasala has completed its 100 years of useful existence and will be celebrating the prestigious centenary from 5th to 8th July, 99.

I warmly congratulate the T.T. Devasthanams and the teachers and scholars of the Veda Pathasala on the eventful occasion.

I wish the centenary celebrations all success.

With regards,

Yours sincerely,
Sd/-
(Dr. C. Narayana Reddy)

P.V.R.K. PRASAD, IAS
Director General &
E.O. Prl. Secretary to Govt.
Human Resource Development



Dr. MCR-HRD Institute of A.P.
Road No. 25, Jubilee Hills,
Hyderabad - 500 033.
Phones : (O) 3548294 (R) : 3350813
Fax : 040 - 248489

MESSAGE

Date : 10-6-99

Thank you for your letter informing about the Centenary Celebrations of Sri Venkateswara Veda Pathasala during July, 1999. I am very happy to note that due importance and attention is being given to this field of activity. Eventhough every one proclaims that the Vedas and Eternal Truths are the whole of Indian Phylosophy and Religions etc., had emanated from them, attention is not paid for the preservation, propagation of 'Vedic Thoughts'. Only very few institutions like Tirumala Tirupati Devasthanams had been making sincere efforts for preserving and spreading these values. Most of the people are not aware that the concepts and eternal truths conveyed through Vedas/Upanishads have a very great relevance in the modern world. Unfortunately some time in the past focus has shifted from the contents, to those who had been practising, resulting in the process of isolation.It is worthwhile attempting to bring to the knowledge of the common man, in simple and lucid language contents and the relevance of these scriptures in the day to day life.

Sri Venkateswara Veda Pathasala has produced a large number of eminent pandits. It is befitting that the Tirumala Tirupathi Devasthanam is organising the Centenary Celebrations of this prestigious institution.

His Holiness Sri Jayendra Saraswathi of Kanchi has been a great inspiration for the activities of the Tirumala Tirupathi Devasthanam. He had always been closely associated with the implementation of various schemes. As a matter of fact his senior Sri Chandrasekharendra Saraswathi Swamiji was the main inspiration for several schemes introduced by Tirumala Tirupathi Devasthanam. Whatever little we could do at that time was as per the guidelines given by the Swamiji. With the blessings of Kanchi Swamiji and the commitment of Sri Raghunathacharya, I am sure we will be witnessing a new era in the propagation of Vedic thought, under your dynamic leadership.

I wish the Celebrations all Success. May Lord Venkateswara shower His Blessings on this venture.

With regards,

Yours sincerely,
Sd/-
(P.V.R.K. Prasad)

महर्षि महेश योगी वैदिक विश्वविद्यालय

प्रशासनिक कार्यालय - ७५६, 'सिद्ध-भवन', नेपियर टाऊन, जबलपुर (म.प्र.) ४८२ ००१

दूरभाष - ०७६१-४१०३२४, फैक्स - ०७६१-४१०४२७, ईमेल नं.mmyvujbp@adb.vsnl.net.in-पोस्ट बॉक्स नं ४५

प्रो. आद्या प्रसाद मिश्रा

कुलपतिः

Date : 16-6-99

MESSAGE

"It is indeed a matter of joy to learn about the auspicious occasion of the centenary celebration of Sri Venkateswara Veda Pathashala. On this auspicious occasion I extend my good wishes to all the members of the staff and the students. The progress in the field of Vedas, Vedic culture and heritage to preserve and propagate Vedic literature and knowledge is worthy of all appreciation.

I shall be grateful if I can be of any help in furthering this auspicious cause and occasion. Once again I pray and wish that this institution continue and excel for years and years to come."

"Jai Gurudev"

Sd/-
(Prof. Adya Prasad Mishra)



సంపాదకీయం

''వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః'' అన్నాడు భగవంతుడు. అందుకే ఆయన వేదవేద్యుడైనాడు. కలియుగప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరుని దివ్యసన్నిధిలో ఎప్పుడో మహంతుల కాలంలో రూపు దిద్దుకున్నది శ్రీవేంకటేశ్వర వేదాగమపాఠశాల. ఇది కొన్నాళ్లు తిరుపతిలో నమ్మాళ్వార్ సన్నిధిలో, కొన్నాళ్లు తిరుమలలో, ఇంకొన్నాళ్లు నరసింగాపురంలో ఉండి చివరకు ధర్మగిరిలో స్థిరపడింది. ఈ పాఠశాల ప్రారంభించి నూరేళ్లు దాటాయి. అందుకే ఈ శతవార్షికమహోత్సవాలు.

ఈ సందర్భానికి తగినట్లు ప్రముఖుల వ్యాసాలతో ఒక ప్రత్యేక సంచిక వేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఎందరో విద్వాంసులు తమ తమ వ్యాసాలను అడిగినవెంటనే పంపి ఈ ప్రయత్నాన్ని ప్రోత్సహించారు. వారందరికి మా హృదయపూర్వకధన్యవాదాలు. ఉత్సవాలు జయప్రదం కావాలని ఎందరో పెద్దలు సందేశాలు పంపి ఆశీర్వదించారు. వారందరికి మా కృతజ్ఞతామందారాలు.

'ఆమ్నాయవాచస్పతి' బ్రహ్మశ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రిగారి 'యజ్ఞవైభవం' అనే వ్యాసం 'యజ్ఞవేది' సౌజన్యంతోను, 'వేదవాఙ్మయంలో ఆతిథ్యం' అనే వ్యాసానికి మూలం 'Get Together and Speak Together' అనే ఆంగ్లవ్యాసం 'హిందూ విశ్వ' సౌజన్యంతోను ఈ ప్రత్యేక సంచికలో ప్రచురింపబడినాయి. పై ప్రచురణకర్తలకు మేమెంతో కృతజ్ఞతలతో ధన్యవాదాలనందిస్తున్నాము.

శతవార్షికోత్సవాలను నిర్వహించడంలో తిరుమల తిరుపతి దేవస్థానాల సిబ్బంది, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయసిబ్బంది, రాష్ట్రీయసంస్కృతవిద్యాపీఠసిబ్బంది, ఎస్. వి. ఆర్ట్స్ కళాశాల, గోవిందరాజ కళాశాల, ఓరియంటల్ కళాశాలలసిబ్బంది ఎంతో సహకరించారు. వారందరికి మా కృతజ్ఞతలు.

అనేకపుస్తకాలను ప్రచురించడంలో అన్నపూర్ణగ్రాఫిక్స్, తిరుపతి, ముద్రిక ఆఫ్‌సెట్‌ప్రింటర్స్, విజయవాడ, తి.తి.దే. ప్రెస్, తిరుపతి వారు ఎంతో సాహాయ్యం చేశారు. వారందరికి ధన్యవాదాలు.

తిరుపతి

5.7.1999

– సంపాదకమండలి

CONTENTS

संस्कृतविभागः

ENGLISH SECTION



వేదరక్షణ - తిరుమల తిరుపతి దేవస్థానములు

డ్వాక్టర్ ఐ.వి. సుబ్బారావు, ఐ.ఏ.ఎస్
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

''వేదో౽ఖిలో ధర్మ మూలం'' అన్నసూక్తి ననుసరించి వేదమే ధర్మమూలమని స్పష్టంగా గ్రహించవచ్చు. వేదం అపౌరుషేయమని మనం విశ్వసిస్తాం. ప్రవృత్తి రూపం, నివృత్తి రూపమైన ధర్మమంతా వేదములనుండే వ్యక్తమవుతున్నది. వేదం పౌరుషేయమని భావించేవారు కూడా విశ్వసాహిత్యంలో ఈ గ్రంథరాశి అత్యంత ప్రాచీనమని అంగీకరిస్తున్నారు. ఆధునిక కాలంలో వెల్లివిరిసిన భౌతికశాస్త్ర విజ్ఞానానికి కూడా మూలబీజాలు వేదవాఙ్మయంలోనే ఉన్నవని పరిశోధకులు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారు.

మానవజీవితలక్ష్యం భగవత్ప్రాప్తియే యని మన శాస్త్రాలు ఉద్ఘోషిస్తున్నాయి. ఇందుకవసరమైన సాధనలన్నీ అంటే కర్మ, భక్తి, ధ్యాన జ్ఞానాది యోగములు వేదాలలోనే విపులంగా ప్రతిపాదింపబడ్డాయి. అందుకే, భగవానుడు గీతలో, ''వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః'' అని చెప్పాడు.

వేదప్రతిపాదితుడైన పరమపురుషుని అర్చావతారమే శ్రీ వేంకటేశ్వరుడు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరుని దివ్యలీలావిలాసమై, ఆధ్యాత్మిక సంస్కృతి పరిరక్షణకు, వేదవిద్యావ్యాప్తికి అనేకవిధాల కృషిచేస్తున్నది. ఆ కృషిలో భాగమే దేవస్థానం నేడు నిర్వహిస్తున్న ఈ క్రింది పథకాలు.

1. వేదపాఠశాలనిర్వహణ
2. వేదపారాయణ పథకం
3. కుమారాధ్యాపక పథకం
4. వేదశాస్త్రాగమ విద్వత్ సదస్సుల నిర్వహణ
5. వేదములను రికార్డు చేయుట

ఈ పథకాలలో చివరిదైన రికార్డింగ్ తప్ప తక్కినవన్నీ ప్రస్తుతం తిరుమల తిరుమల దేవస్థానములలో అతి ముఖ్యాంగమైన ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్నవి.

వేదపాఠశాలనిర్వహణ : -

తిరుమల తిరుపతి దేవస్థానముల యాజమాన్యంలో ఇప్పుడు మూడుచోట్ల వేదపాఠశాలలు నిర్వహింపబడుతున్నవి. తిరుమల ధర్మగిరిలోని వేద పాఠశాలకు నూరేండ్లు నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రస్తుతం శతాబ్ది మహోత్సవాలు జరుగుతున్నవి. ఈ పాఠశాలలో నాలుగు వేదాలతోపాటు, వైఖానస, పాంచరాత్ర, శైవ, శాక్తాగమాలు, దివ్యప్రబంధం, పౌరోహిత్యం, సంస్కృతం అన్న అంశాలు గూడా బోధింపబడుతున్నవి. వేదవిభాగంలో చేరిన విద్యార్థులు పండ్రెండు సంవత్సరాలు, ఆగమ, పౌరోహిత్య శాఖలలోని వారు ఎనిమిది సంవత్సరాలు విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పింపబడుతున్నాయి. అధ్యయనం పూర్తి కాగానే వేద విద్యార్థులకు పదహైదు వేల రూపాయలు, ఇతర విద్యార్థులకు పదివేల రూపాయలు పారితోషికంగా ఇవ్వబడుతుంది. ధర్మగిరి పాఠశాలలోని 300 మంది విద్యార్థులు, 1981 లో ప్రారంభమైన కీసరగుట్టలోని వేదపాఠశాలలోని 130 మంది, సికిందరాబాదులోని వేదాంతవర్ధినీ కళాశాలకు చెందిన 30 మంది, పైన పేర్కొనబడిన వేదాది వివిధ పాఠ్యాంశాలను అభ్యసిస్తున్నారు.

వేదపారాయణపథకం :

దేశంలోని అనేక దేవాలయాలలో ఉదయం, సాయంత్రం రెండు వేళలా వేదపారాయణ విధానం కూడ తిరుమల తిరుపతి దేవస్థానముచే ఏర్పాటు చేయబడుతున్నది. ఘనపాఠులు, క్రమపాఠులు, వృద్ధ పండితులు, అను మూడు వర్గాలకు చెందిన వేద పండితులు, ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వృద్ధ పండితులకు, వారు వారి వారి ఇండ్లలోనే వేదపారాయణము చేసుకొనే అవకాశం కల్పింపబడినది. ఘనపాఠులకు నెలకు రూ. 1800-00, క్రమపాఠులకు

నెలకు రూ. 1,500-00, వృద్ధ పండితులకు నెలకు రూ. 1,000-00 సంభావన ఏర్పాటు చేయబడినది.

వీరి పారాయణ పర్యవేక్షించడానికి నియమించబడిన సూపర్‌వైజర్లకు నెలకు రూ. 2,200-00 సంభావన ఇవ్వబడుతున్నది. అంతేకాక శాశ్వత ప్రాతిపదికమీద ఇంచుమించు 60 మంది వేదపారాయణదారులు తి.తి.దే. యాజమాన్యంలోని వివిధ దేవాలయాలలో నిత్యమూ పారాయణ నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు మొదలగు విశేషసందర్భాలలో కూడా ఈ పారాయణ కార్యక్రమం కొనసాగుతుంది.

కుమారాధ్యాపక పథకం :

ప్రాచీనకాలంలో గురుకుల పద్ధతిననుసరించి వేదవిద్యాధ్యయనము కొనసాగేది. ఆ పద్ధతిలోని మంచిని గ్రహించి, దానిననుసరించి, 1994-95 సంవత్సరం నుంచి కుమారాధ్యాపక పథకం ప్రవేశపెట్టబడింది. ఈ పథకం క్రింద 30 మంది అధ్యాపకులు 59 మంది విద్యార్థులు ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు. ఈ అధ్యయనం ఎనిమిదేళ్ళకాలము కొనసాగుతుంది. అధ్యాపకునకు నెలకు రూ. 1,000-00, విద్యార్థికి నెలకు రూ. 300-00 స్టైపండు నగదుగాను, మరియు రూ. 200-00 లు నెలకు బ్యాంకు డిపాజిట్ రూపంలోనూ చెల్లించబడుతున్నది.

వేదశాస్త్రాగమ విద్వత్ సదస్సుల నిర్వహణ :

శ్రీ కంచి పరమాచార్యుల సూచనమేరకు 1968లో శ్రీ వేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ప్రారంభించబడినది. ఇది సంవత్సరమునకు ఐదు రోజులపాటు జరుగుతుంది. ఈ సందర్భంలో జరిగే పరీక్షలలో ఉత్తీర్ణులయ్యేవారికి ఉచితరీతిని సంభావన అందజేయబడుతున్నది.

ఈ సదస్సులో గతంలో పాల్గొని పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని కూడా పిలిపించి గౌరవించుట కలదు.

వేదవిద్వత్ సదస్సు :

1992లో జాతీయ స్థాయిలో ఒక వేద విద్వత్ సదస్సు తిరుమల ఆస్థాన మండపంలో నిర్వహించబడినది. ఆరురోజులు నిర్వహించబడిన ఈ సదస్సులో ప్రముఖ పీఠాధిపతులు, విఖ్యాత వేదవిద్వాంసులు పాల్గొన్నారు. వైదికాంశములపై చర్చలు, గోష్ఠులు జరిగినవి.

వేదములను రికార్డు చేయుట :

ప్రాచీన వేదవాఙ్మయాన్ని పరిరక్షించటం మన కర్తవ్యం. ఇప్పటికే ఎన్నో వేదశాఖలు లుప్తమయ్యాయి. వేద మంత్రోచ్చారణ విధానంలో కూడ, ప్రాంతీయంగా కొన్ని భేదములున్నవి. భిన్నభిన్న శాఖలకు చెందిన వేదపాఠాలను భావితరాలవారికి అందజేయాలన్న సదుద్దేశ్యంతో ఒక రికార్డింగు స్టూడియోను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో నాలుగు వేదాలకు సంబంధించి ఇంతవరకు సుమారు 2,000 గంటల కాలానికి చెందిన వేదోచ్చారణ పదిలపరచబడినది. ఈ కార్యక్రమం ఇంకా కొనసాగించబడుచున్నది.

వేదనాదామృతమనే శీర్షికతో కొన్ని వేదసూక్తాలు, తిరుమల తిరుపతి దేవస్థానముల వేదపారాయణదారులచే రికార్డు చేయించి ప్రచారదృష్టితో కేసెట్లుగా విడుదల చేయడమైనది.

అంతరించిపోతున్న ఋగ్వేద భాష్కలశాఖ, సామవేద రాణాయనీయశాఖ మొదలైన శాఖలను రక్షించవలసియున్నది. ఈ కార్యక్రమం చేపట్టటానికి తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధముగనున్నది. ఇటీవల శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదవిద్యాధ్యయన పరిషత్తు ఏర్పాటు చేయబడినది. వేద విద్యావ్యాప్తికొర్కై ఈ పరిషత్ కృషిచేస్తుంది. భగవదనుగ్రహము, వివిధ మఠాధిపతుల ఆశీర్వాదము, వేద విద్వాంసుల సహకారము, జనానీకానికి వేద సంస్కృతి పట్ల గల శ్రద్ధ- ఇవి అన్నియు సమ్మిళితమై, వేదవిద్య పునరుద్ధరణకు భావిభారత భాగ్యోదయానికి, విశ్వశాంతికి అంకురార్పణ గావించుగాక! ఈ వినూత్న పరిషత్ వేద సంస్కృతి పునరుద్ధరణకు ఆలంబనై అజరామర ప్రగతిని, ఖ్యాతినీ ప్రసాదించుగాక !



యజ్ఞవైభవము

ఆమ్నాయార్థవాచస్పతి
వేదభాష్యవిశారద, వేదభాష్యాలంకార
బ్రహ్మశ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రిగారు

''వేదయతి అలౌకికోపాయం బోధయతీతివేదః''

వేదము అనగా లౌకికబుద్ధులకు, లౌకిక యుక్తులకు, పదార్థవిజ్ఞాన శాస్త్రము (సైన్సు) నకు శక్యముకాని విషయములను బోధించునది. అనగా మానవునకు అపేక్షితములగు ధర్మ, అర్థ, కామ, మోక్ష, రూపములగు నాల్గు పురుషార్థములను స్వతంత్రముగా నెరింగించునది వేదముగాక వేరు ప్రమాణములేదు.

అట్టి వేదము కర్మకాండ, జ్ఞానకాండ యని రెండు విధములు. అందు కర్మకాండలో స్వాధ్యాయయజ్ఞాదులను ప్రధానముగ శ్రుతి బోధించినది. వీటిని యథాశాస్త్రముగ భక్తి శ్రద్ధలతో నాచరించిన నివి సుఖసాధనములగుచు చిత్తశుద్ధిద్వారా ఆత్యంతికసుఖరూపమగు మోక్షమునకు పరంపరాసాధనములు కాగలవు.

జ్ఞానకాండలో తై, ఉ. నారాయణములో 12 అనువాకములో ''వయంనామ... అస్మిన్ యజ్ఞే'' అను మంత్రముచే బ్రహ్మజ్ఞానాత్మకమగు జ్ఞానయజ్ఞము బోధింపబడినది. ఇందలి ఉపనిషద్విజ్ఞానము తత్త్వప్రకాశనముచే అవిద్యను నివృత్తి చేయుచు సాక్షాత్తు మోక్షమునకు సాధనము కాగలదు.

''స్వాధ్యాయజ్ఞానయజ్ఞా శ్చ యతయ స్సంశితవ్రతాః''

(భ.4అ. 28 శ్లో.)

శ్రీకృష్ణుడు ఈ విధముగ స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాదులను చెప్పియున్నాడు. పై నాల్గు పురుషార్థములలో మొదటి పురుషార్థ రూపమగు ధర్మము, నాల్గవపురుషార్థ రూపమగు మోక్షము స్వతంత్ర పురుషార్థములు. మధ్యవియగు అర్థకామములు ప్రథమ పురుషార్థమగు ధర్మమునకును, నాల్గవ పురుషార్థ మగు మోక్షమునకును కూడా ఉపకరించుటకు సావకాశము కలిగియున్నవి. (అర్థము గురుదక్షిణాదిరూపముగ నాల్గవ పురుషార్థమునకు ఉపకరించును.)

వేదపురుష శబ్దమునకు 'నామైకదేశే నామగ్రహణం' అను న్యాయముచే స్వాధ్యాయయజ్ఞమునకు వేదాధ్యయనము అర్థము. జ్ఞానయజ్ఞశబ్దమునకు జ్ఞానయజ్ఞము అర్థము, ఈ యజ్ఞములు సప్తాహదీక్షతో చేయబడుటచే 'వేదపురుష సప్తాహ జ్ఞాన యజ్ఞము' అని నామకరణ మేర్పడినది. వేదాధ్యయనము కూడ ఇందుకలదుగాన పైనామము అన్వర్థము.

సప్తాహదీక్ష - ప్రామాణ్యము :

> *''ప్రజాపతిరకామయతాశ్వమేధేన యజే*
> *యేతి.....సప్తాత్మనో...సా దీక్షాభవత్.... సప్తాహం ప్రచరంతి''*
> (కృ.య.బ్రా. 3 కాం. 8 ప్ర. 10 అను)

అశ్వమేధమును చేయు మహారాజు వైశాఖ పూర్ణిమయందు వేదీవిహారాదికమును చేసి (ప్రాగ్వంశమను శాలను నిర్మించి) అనంతరము సావిత్రేష్టినిచేసి ఒక సంవత్సరము అశ్వమును స్వేచ్ఛగా సంచరించుటకు రక్షకులతో కూడ విడచి, రెండవ సంవత్సరమున అశ్వమురాగానే దీక్షాప్రారంభము చేయుసందర్భములో పై మంత్రములు ఏడుదినములుమాత్రమే దీక్షను చేయవలెననియు, అధికదినములు చేయరాదనియు, సప్తదినదీక్షచేత సప్తప్రాణములను ఆత్మయందు స్థాపన చేసికొని యజ్ఞము నాచరించువాడగును అని సప్తాహదీక్షను విధించుచున్నవి.

మరియు, కృ.య. తై. ఉ.లో 'వయంనామ' అను మంత్రములో జ్ఞానయజ్ఞమును వక్కాణించుచు, దానికి పూర్వము ఆ అనువాకములోనే రెండవ మంత్రములో ''సప్తప్రాణాః ప్రభవంతి'' అను బుక్కులో జ్ఞానయజ్ఞముచే తెలిసికొనదగిన పరబ్రహ్మజ్ఞానమునకు శాఖాచంద్ర న్యాయముగా ఈశ్రుతి చెప్పినదేమంటే - పరమేశ్వరునివల్ల జనించిన సప్తసంఖ్యతో కూడిన పదార్థములు సప్తప్రాణములు, సప్త జిహ్వాలు, సప్తలోకములు, సప్తమహర్షులు, సప్తపర్వతములు మున్నగు సప్తసంఖ్యతో గూడిన పదార్థములద్వారా బ్రహ్మ తెలిసికొనదగును. ఇవ్విధముగ కర్మయజ్ఞములలో అత్యుత్తమమగు అశ్వమేధములో సప్తాహ దీక్షను శ్రుతి విధించుట

చేతను, జ్ఞానయజ్ఞములోగూడ సప్తసంఖ్యతో గూడిన పదార్థముల ద్వారా బ్రహ్మజ్ఞానమును సూచించుటచేతను ప్రకృత జ్ఞానయజ్ఞములో సప్తాహదీక్ష శ్రుతిసమ్మతముగ తెలియవచ్చుచున్నది.

ఋత్విగ్లక్షణములు :

''యూనస్స్థవిరా న్వానూచానా నూర్ధ్వవాచోఽ
సంగహీనాగ్ స్తేభ్య స్సోమం ప్రాహ'' (ఆ. శ్రౌ.సూ.)

యువకులు, కౌమార వయస్కులు, వేదశాస్త్రాదుల నభ్యసించినవారు, ఇంద్రియపాటవము కలవారు, అంగవైకల్యము లేనివారు అగు ఋత్విక్కులను వరించవలెనని పై సూత్రము బోధించుచున్నది.

ఋత్విజులు ప్రత్యక్ష దేవతలు :

''యద్వైతే ఏవ దేవాః పరోక్ష మిజ్యంతే . . . . .
ఏతే వై దేవాః ప్రత్యక్షం యద్బ్రాహ్మణాః''
(కృ.య.తై.సం.1 కాం. 7 ప్ర.2 అను)

దేవతలు రెండు విధములు: పరోక్ష దేవతలు, ప్రత్యక్ష దేవతలు. మనచే యజ్ఞాదులలో పూజింపబడు ఇంద్రాది దేవతలు పరోక్ష దేవతలు. వారు మన దృష్టికి గోచరించకుండగనే హవిస్సులను స్వీకరింతురు.

ఋత్విక్కులు ప్రత్యక్షదేవతలు (వీరి ద్వారా దేవతలు పూజింపబడుదురు). ఈ శ్రుతి ఋత్విక్కులను ప్రత్యక్ష దేవతలనుగా చెప్పుచున్నది.

''దేవదూతా వా ఏతే యదృత్విజః'' (శ్రుతి)

లోకములో ప్రభువుల దర్శనము, అనుగ్రహము మున్నగునవి ప్రభుసన్నిధానములో నుండు దూతలద్వారా ఎట్లు లభించునో అటులనే మనచే యాగములలో పూజింపబడు దేవతల పూజాదులు దేవదూతలుగా వేదములో పేర్కొనబడిన ఋత్విక్కుల ద్వారానే వారికి చెందును గాన ఋత్విక్కులను, యోగ్యులు ఉత్తమ శ్రేణికి చెందినవారిని సంపాదించుట అత్యవసరము.

దర్భమాహాత్మ్యము :

''ఇంద్రో వృత్ర మహన్ వ్యాఽపోఽభ్య్రమియత తాసాం యన్మేధ్యం యజ్ఞియగ్ం స దేవ మాసీత్ తదపోదక్రామత్తే దర్భా అభవన్''

(కృ. య. తై. సం. 6 కాం. 1 ప్ర. 1 అను)

పూర్వము ఇంద్రుడు వృత్రాసురుని చంపినప్పుడు మహాపాపియగు ఆ అసురుడు ఉదకములకు అభిముఖముగ ప్రాణములను విడచుటచేత ఆ ఉదకములలోనుండి పవిత్రము, యజ్ఞ యోగ్యము అగు సారము బయటకు వెడలి దర్భరూపముగ ఆవిర్భవించెను. ఈ శ్రుత్యనుసారము దర్భలు పరమ పవిత్రమగు ఉదకసారము. కనుకనే ప్రతి స్మార్తకర్మలలోను, శ్రౌతకర్మలగు మహాయజ్ఞములలోనుకూడ వీటిని ఉపయోగించుచున్నారు.

ఇట్టి దర్భాసనములపై కూర్చుండి వేదపారాయణ, జపాదులను చేసినచో పరమ పవిత్రమగు ఉదకసారమునందుండి అనుష్ఠానము చేసినట్లగును. కావుననే శిష్టులు జపకాలాదులలో దర్భాసనములను ఉపయోగించెడి ఆచారము కలదు.

దీక్షా వస్త్రములు :

వేదపారాయణకు నియంత్రితులైన దేవరూపులగు బ్రాహ్మణులకిచ్చు దీక్షావస్త్రముల విషయములో-

''వాససా దీక్షయతి సౌమ్యం వై క్షౌమం దేవతయా''

(కృ. య. తై. సం. కాం. 1 ప్ర. 1 అను)

పట్టు వస్త్రములు సోమదేవతాకములుగాన వానినే దీక్షావస్త్రములుగ నివ్వవలెను అని శ్రుతి బోధించుచున్నది.

శాలా ప్రవేశము :

దేవలోక మనుపేరుతో శ్రుతులయందు వర్ణింపబడు యాగశాలలోనికి జనుదెంచునప్పుడు పూర్వభాగమునందు కపిలగోవు, అనంతరము వేదరూపులగు ఋత్విక్కులు, తరువాత ఇతర వేదశాస్త్రనిష్ణాతులగు పండితప్రకాండులు, అనంతరము వేలకొలది పతివ్రతాశిరోమణులగు సాధ్వీమతల్లులు, అసంఖ్యాకులగు భక్తపుంగవులు పార్శ్వములందును వెనుక భాగమునందును విరాజమానులగుచుండ, ముందు దుందుభిధ్వానములు, వేద పఠనము,

నామసంకీర్తనములతో దశదిశలు ప్రతిధ్వనులిచ్చుచుండగా దేవతా సమూహముతో శ్రీ మహావిష్ణువు దేవలోకమునుండి యాగశాలలోనికి జనుదెంచుచున్నాడా యనునట్లు యజమాని ప్రవేశించవలెను. ఈ విషయములో శ్రుతి -

''యత్ప్రాచీనవగ్ం శం కరోతి దేవలోకమేవ తద్యజమాన ఉపావర్తతే''

ఈ శ్రుతిలో యజ్ఞశాల దేవలోకమనియు, యజ్ఞమును చేయు యజమానుడు యజ్ఞశాలలోనికి ప్రవేశించుట యనగా దేవలోకములోనికి వెళ్లుటయేయని స్పష్టముగా చెప్పబడుచున్నది. ఇది యజమానమహత్త్వమును సూచించుచున్నది.

అగ్నియందు హోమమునకు ఆవశ్యకత :

లోకములో ఏ ప్రదేశమునకు ఉత్తరములు చేరవలెనన్నను, దానికి నియమితమగు 'పోస్టుబాక్సులో' ఉంచిన ఎట్లు చేరునో అటులనే దేవలోకములో ఏ దేవతలకు మనము ఇచ్చు హవిస్సు చేరవలెనన్న , వైధమగు అగ్నియందు హవిస్సును తదుక్తమంత్రములతోనుంచిన చేరును.

''అగ్నిముఖా వై దేవా: ।అగ్నిర్దేవానాం జఠరం।
తే దేవా హవిరదంత్యాహుతం'' (శు. కృ. య. తై. బ్రా.)

సమస్త దేవతలకు అగ్నిముఖము, సమస్త దేవతలకు అగ్ని ఉదరము. ఓ అగ్నీ! నీ యందుహోమము చేయబడిన హవిస్సును సర్వదేవతలు భుజింతురు.

ఈ విధముగా అనేక శ్రుతులు అగ్నియందు శాస్త్రోక్తవిధానముగ హోమముచేయుటచే దేవతలకు ఆద్రవ్యముచేరి వారు సంతసించునట్లు బోధించుచున్నవి.

ఈ విషయము తెలియకపోవుటచేతనే అనేకులు ఆస్తికులై యుండియు అగ్నియందు హోమముచేయు నెయ్యి మున్నగు ద్రవ్యములను వ్యర్థముగా పాడుచేయుచున్నట్లు భావింతురు. శ్రుతిచెప్పినట్లు వారు తెలిసికొన్ననాడు వారికి ఆ భావములు మరలి ప్రాచీన సదాచారములయందు పూర్ణ విశ్వాసము జనించకతీరదు. ఇదేవిధముగవేదోక్తములగు సంప్రదాయములను వినియుండని ఆస్తికలోకమునకు మనము అంగుళి ప్రమాణముతో అన్నము మున్నగు హవిస్సులను ఇంద్రాది దేవతలకు హోమముగావించినచో వారికి తృప్తి ఎట్లగును? అనెడి సందేహము జనించును. ఈ విషయములో -

''యావదేకా దేవతా కామయతే యావదేకా
తావదాహుతిః ప్రథతే న హితదస్తి
యత్తావదేవ స్యాత్ యావజ్జుహోతి''

(శ్రుతి. తై. బ్రా. 3 కాం.)

ఆపస్తంబసూత్రము (అంగుళి ప్రమాణ హవిస్సు విషయములో) -

''హవిషోమధ్యాదంగుష్ఠపర్వమాత్రమవదానం తిరీచీనమవద్యతి''

మనచే దేవతల నిమిత్తము తయారుచేయబడిన పురోడాశాదికములు (బన్ను రొట్టె సదృశముగ నుండునది) హవిస్సుయొక్క మధ్యనుండి అంగుష్ఠము (బొటనవ్రేలు) ప్రమాణముగా స్రుక్కులో గ్రహించి హోమముచేయవలెను.

ఈ నియమానుసారముగ మనచే ఇంద్రాది దేవతలకు హోమముచేయబడు స్వల్పహవిస్సువలన వారికి తృప్తి యగునా? యను శంకపై - మంత్రసామర్థ్యమువలన నేయే దేవతలకు ఎంత కావలెనో అంతవృద్ధిని పొందును.

లోకములో డాక్టరు రక్తపరీక్షచేయునప్పుడు చిన్నరక్తబిందువును తీసి ఒకవిధమగు అద్దము (యంత్రము) ద్వారా చూచినచో ఆ చిన్నబిందువు పెద్దప్రమాణముగా కన్పించునట్లు, మనచే విధ్యుక్త మంత్రపూర్వకముగ దేవతలకు సమర్పింపబడు స్వల్పహవిస్సు, మంత్రప్రభావమువలన ఏ దేవతకు ఎంత అవసరమో అంత ప్రమాణముగ అభివృద్ధిని చెందును. భేదమమేమన, లౌకిక యంత్రమువలన డాక్టర్లకు పెద్దదిగా దృష్టికి గోచరించు రక్తబిందువు, లౌకిక యంత్రద్వారకమగుటచే పెద్దదిగా దృష్టికి గోచరించునేకాని స్వరూపములో వస్తువుకు అభివృద్ధిలేదు. దేవతలకు మంత్రపూర్వకముగ ఇవ్వబడు హవిస్సుయొక్క అభివృద్ధి, మంత్రప్రభావముచేత పెద్దదిగా కనబడుటేకాదు; సత్యముగా అభివృద్ధి చెందును.



వేదము- ఉపదేశము

''మహామహోపాధ్యాయ''
రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి, రాజమండ్రి

లౌకికమయిన, అలౌకికమయిన సుఖమునకు సాధనభూతమయిన, అనిష్ట పరిహారమునకు సాధన భూతమయిన, ప్రత్యక్ష అను మానాది ప్రమాణములకు గోచరించని అలౌకికమయిన ఉపాయములను బోధించునది ''వేదము'' అని

''ప్రత్యక్షేణానుమిత్యా వా యస్తూపాయోన బుధ్యతే।
ఏనం విదన్తి వేదేన తస్మాద్వే దస్య వేదతా''॥

అని 'స్మృతి' చెప్పుచున్నది. దీనినే '' ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారోపాయః వేదః'' అని సూత్రప్రాయముగా అభిజ్ఞులు వచించుచున్నారు.

ఇట్టి లక్షణ లక్షితమయిన సర్వపురుషార్థసాధనమయిన వేదమును మనమెన్నడూ విడనాడవలదని చెప్పుసందర్భములో ఆచార్యుడు తన అన్తేవాసి, విద్యను పూర్తి చేసి తన గృహమునకేగు సమయమున ఆ అన్తేవాసి యొక్క క్షేమముకోరి అనేక ధర్మములనుపదేశించు విధముగా ''వేదమనూచ్య'' ఇత్యను వాకముచే ఉపదేశించుచున్నది. దీనినే స్నాతకోత్సవమనెదరు. స్నాతకుడనగాగురుకులవాసనివృత్తి చేయు వాడు అని అర్థము. ''స్నానోపలక్షితాచాత్ర నివృత్తిర్గురు వేశ్మనః''. శ్లో ॥వా॥ అందుకనే విశ్వవిద్యాలయములలో చదువును పూర్తి చేసుకొని విద్యార్థులు నివర్తించే సమయములో పట్టా (Degree Certificate) ప్రదాన పురస్సరముగా ఉన్నతాధికారులచే సదుపదేశముచేయించెదరు.

మాతాపితరులు లోకములో తన సంతానము యొక్కహితవును కోరి అనేక

సదుపదేశములను చేయుదురు. ఇతడు నాసఖుడని గుర్తించిన సఖుడు తన సఖునికి అనేక హితములనుపదేశించును.

వేదము సహస్ర మాతా పితృ సదృశము. మిత్ర స్థానాపన్నము గనుకనే ''యస్తిత్యాజ సఖివిదగ్ం సఖాయం న తస్య వాచ్యపి భాగో అస్తి'' అని శ్రుతి. సఖివేత్తయిన సఖుడయిన వేదపురుషుని యెవరు త్యజింతునో అతడెన్నడూ పుణ్య మార్గమును గుర్తించలేడని ''నహిప్రవేద సుకృతస్య పన్థామితి'' - అని శ్రుతి చెప్పుచున్నది. దీనినిబట్టి వేదము మాతా- పితృస్థానము, మిత్రస్థానము, ఆచార్యస్థానము అని తెలియు చున్నది. గనుకనే ఆచార్యస్థానమున ఈ క్రింది విధముగా ఉపదేశించుచున్నది- ధర్మ అర్థ కామ మోక్షములనే పురుషార్థములు గలవు. అందు మోక్షమనునది ఉత్తమ పురుషార్థమయిననూ దానిని పొందుటకు ముందు ధర్మరూప పురుషార్థమును సేవించవలెను. ధర్మమనగా ''చోదనా లక్షణార్థో ధర్మః''- మీమాంసా శాస్త్రములో జైమిని సూత్రము, శ్రేయ స్సాధనతాకమయిన శ్రుతి స్మృత్యుదిత కర్మ అని నిర్ణయించిరి. వస్తుతః ''జ్ఞానాదేవ హి కైవల్యమ్'' అను శ్రుతి ఔపనిషదమయిన జ్ఞానము వలననే మోక్షమని చెప్పు చున్నది. అట్టి జ్ఞానమునకు వివిదిషు వివిదిషకు చిత్తశుద్ధి ఆవశ్యకమయినందున చిత్తశుద్ధి కొరకు శ్రుతి స్మృత్యుదిత కర్మ అను ధర్మానుష్ఠాన మావశ్యకమయినది. ప్రస్తుత జన్మమున కనుష్ఠానం చేయకున్ననూ వేదాంతవాక్య శ్రవణాదులచే కొంతమందికి జ్ఞానోదయమయిననూ దానికి కారణము జన్మాంతరీయ కర్మానుష్ఠానమని అను మాన ప్రమాణముచే నిర్ణయించవలెనని శాస్త్ర సిద్ధాంతము.గాన కర్మ రూప ధర్మమునకు పరంపరగా జ్ఞాన సంపాదనద్వారా మోక్ష సాధనత్వము గలదని అందుచే మనకు మన అధికారమునసరించి శ్రుతి స్మృత్యుదిత కర్మానుష్ఠాన మావశ్యకమని ఆర్షవాఙ్మయములో ప్రమాణ మూర్ధన్య మయిన వేదము ఆచార్యుడు తన అన్తేవాసి సాఙ్గవేదాధ్యయనం చేసి స్నాతకుడగుచున్న సమయమున ఉపదేశించిన విధముగా ప్రజాసామాన్యమునకు అందుబాటులోయుండి అందు నిత్యము ఆచరింప దగిన సామాన్య విశేష ధర్మములనుపదేశించుచున్నది. ''వేద మనూచ్య'' ఇతి ॥

ఉపదేశ విశేషములు

''సత్యం వద, ధర్మం చర, స్వాధ్యాయాన్మాప్రమదః, ఆచార్యాయ ప్రియంధన మాహృత్య ప్రజాతన్తుం మావ్య వచ్ఛేత్సీః, సత్యాన్నప్రమ దితవ్యమ్, ధర్మాన్నప్ర మదితవ్యమ్,

కుశలాన్న ప్రమదితవ్యమ్, భూత్యైనప్రమది తవ్యమ్, స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్'' ఇతి.

''సత్యం వద, ధర్మం చర .... అను వాక్యమునందుగల సత్య పదముచే శ్రుతి స్మృత్యు దితము లయిన

''అహింసా సత్యమస్తేయం బ్రహ్మ చర్యం దయార్జవమ్।
క్షమా ధృతి ర్మితాహార శ్శౌచం చేతి నియమా దశ''॥

అను అహింసాది ధర్మ ములన్నియు ఉపలక్షితములని గాన వాటినన్నిటిని ప్రజాసామాన్యము పాటించవలెనని చెప్పుచున్నది.

అహింసావివరణ

హింసయనగా ''మరణానుకూలవ్యాపారః హింసా'' లక్షణముచే సాక్షాన్మరణ సాధన వ్యాపారము హింసయని నుడివిరి. ఇట్టి యీ హింస, కాయిక, వాచిక, మానసికభేదములతో ''స్వయంకృతా, అన్యేన కారితా, అనుమోదితా చ, మృదుమాత్రా, మధ్యమాత్రా, అణుమాత్రాచేత్యాది భేదములతో 81 విధములుగా గలదని మాధవాచార్యకృత తాత్పర్యదీపికలో వివరించిరి. ఇన్ని విధములయిన హింసను విడనాడుటయే అహింసయనిరి. వేదములో తృణచ్ఛేదనం కూడా హింసయగునని ''యో వా ఓషధీః పర్వశో వేద. నైనా స్పృహినస్తి''. ఇత్యాది వాక్యములు బోధించుచున్నవి. ఇంత సూక్ష్మాతి సూక్ష్మముగా హింసను బోధించిన తరుణములో యజ్ఞములయందు విజ్ఞులయినవారు పశుహింస ఎట్లు చేయుచున్నారని ప్రశ్న ఉదయించగలదు. గాని ''అగ్నిషోమీయం పశుమాలభేత'' అను విధి వాక్యముచే విధింపబడినది గాన ధర్మముయొక్క కోటిలోని ''విధిభ్యశ్చ విధేయానాం ధర్మ త్వేనచ నిర్ణయః'' అను వార్తికము చెప్పుచున్నది. మరియు

''వేదోక్తేన ప్రకారేణ వినా సత్యం తపోధన।
కాయేన మనసా వాచా హింసా హింసాన చాన్యథా''॥

వేదవ్యాసః - సూ॥ సంహితా॥

దీనివలన యజ్ఞమందు విధింపబడిన అగ్నీషోమీయపశు హింస, హింసకాదని నిర్ణయించిరి. గాన ఏతదతిరిక్తమయిన హింసను విడనాడుట అహింస యనబడును.

సత్యమ్

''యత్త్వదుష్టేంద్రియై ర్దుష్టం శ్రుతం వేదవిదాం వర।
తస్యై వోక్తి ర్భవే ద్విప్ర సత్యతా నాన్యథా భవేత్'' ॥

దోషరహిత మయిన ఇంద్రియములచే చూడబడిన వినబడిన దానిని చూచినది చూచినట్లు, విన్నది విన్నట్లు చెప్పుట సత్యము.

అస్తేయమ్

''అన్యదీయే తృణే రత్నే కాంచనే మౌక్తికే౽పివా।
మనసా౽పి నివృత్తిర్యాత దస్తే యం విదుర్బుధాః'' ॥

పరకీయమయిన బంగారం లగాయతు తృణ పర్యంతము ప్రతి- పదార్థమందు మనస్సుచే గూడ మనదనే భావం లేకుండుట అస్తేయ మనబడును. (చౌర్యము చేయకుండుట)

బ్రహ్మచర్యమ్

''బ్రహ్మ భావే మనశ్చారం బ్రహ్మచర్యం పరం తథా।
ఋతుసేవాం వినా స్వస్యాం బ్రహ్మ చర్యం తదుచ్యతే'' ॥

విరక్తుడయి సర్వదా బ్రహ్మయందే మనస్సునుంచుట బ్రహ్మచర్యమని మొదటి లక్షణము. స్వస్త్రీయందు సంగమమునకధికారమున్ననూ ఋతుకాలాతిరిక్త కాలమందు సంగమమును త్యజించుటయూ బ్రహ్మ చర్యమనిరి.

దయా

''ఆత్మవత్సర్వభూతాని కాయేన మనసా గిరా।
అను కమ్పా దయాసైవ ప్రోక్తా వేదాన్త వదిభిః'' ॥

సర్వప్రాణులను తనవలె భావించి మనో వాక్కాయములతో వీరిని రక్షించుటకు అభిముఖమయిన బుద్ధితో తానుకూడ కంపించుట ''దయ'' యనిరి.

ఆర్జవమ్

''ఐకరూప్యం మునే యత్త దార్జవం ప్రోచ్యతే మయా।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్వి శిష్యతే ॥''

పుణ్యాత్ములయందు, పాపాత్ములయందు సమబుద్ధి కలవాడయి మనమంతా ఒకటేయని ఐకరూప్యముతో యుండుట '' ఆర్జవ'' మనబడును.

క్షమా

''కాయేన మనసా వాచా శత్రుభిః పరి పీడితే ।
చిత్తక్షోభనివృత్తిర్యా క్షమా సా మునిపుంగవ'' ॥

శత్రువులచే మనో వాక్కాయములతో ఎంత పీడింపబడినప్పటికి చిత్తక్షోభము లేకుండగా ఓరిమి కలిగియుండుటయే క్షమయనబడును.

''వేదాదేవ వినిర్మోక్షః సంసారస్య న చాన్యథా ।
ఇతి విజ్ఞాననిష్పత్తిః ధృతిః ప్రోక్తా హి వైదికైః'' ॥

లోకములో యెవరెన్ని వాదములు వినిపించిననూ జనన మరణ- ప్రవాహ రూపమయిన సంసారమునకు మోక్షము వేదవిజ్ఞానము వలన గాక మరే ప్రకారము గలుగనేరదని ధృఢ నిశ్చయముగలిగియుండుట ధృతియనబడును.

మితాహారము

''అల్ప మిష్టాశనాభ్యాం నాస్తి యోగః కథంచన ।
తస్మా ద్యోగానుగుణ్యేన భోజనం మితభోజనమ్'' ॥

''అన్నం ప్రాణ మన్న మపాన మాహుః''- శ్రుతి ప్రతి ప్రాణికి ప్రాణాపాన సంచారమునకు కారణము అన్నమని చెప్పినది. గాని అది అత్యధిక మన కూడదు. అత్యల్ప మవకూడదని, ''నైతర్భ్యాయో భవతి నో కనీయః'' అని శ్రుతి చెప్పుచున్నది.

భోజనమత్యధికమయిన అజీర్ణ దోషము, అత్యల్పమయిన ధాతుక్షయ మేర్పడునని దానివలన యెన్నడూ చిత్తవృత్తి నిరోధాత్మకమయిన యోగము తటస్థించదని చెప్పిన విషయమే. ''అల్ప మిష్టా శనాభ్యాం'' అను వచనముచే భోజనము అత్యధికము అత్యల్పము కాకుండగా యోగానుగుణ్యముగా స్వీకరించుటయే మితాహారమని చెప్పబడినది.

శౌచమ్

''అధర్మ పరిహారశ్చ సంసర్గ శ్చాప్య నిందితైః ।
స్వధర్మేచ వ్యవస్థానం శౌచమేత త్ప్రకీర్తితమ్'' ॥

ఎల్లపుడు అధర్మమును పరిహరించి సత్సాంగత్యము కలిగియుండుట, అన్య ధర్మమునాచరించక స్వధర్మము నందే స్థిరపడుట శౌచమనబడును. ''సత్యం వద'', అను వాక్యముచే ఉపలక్షితములయిన పైన వివరించిన వన్నియు ఆచరింపవలెనని ''అనుశాస్తి'' అనుపదముచే శాసించినట్లయినది.

ఇక ''ధర్మం చర'' అను వాక్య వివరణ - ధర్మ మనగా శ్రౌత స్మార్త కర్మలు చెప్పబడుచున్నదను విషయము ఇంతకుముందు వివరింపబడినది. దాని ప్రకారముగా యెవరెవరికి యేయే ధర్మములు విధింపబడినవో తెలుసుకొని వాటి నాచరించవలెనని పై శ్రుతి శాసించుచున్నది. ఇంతవరకూ సత్య అహింసాది సామాన్య ధర్మములు శ్రౌత స్మార్త కర్మ రూప సామాన్య ధర్మములు విధింపబడినవి. ఇకకేవలం సాఙ్గవేదాధ్యయనం చేసిన వానికి విశేష ధర్మము బోధింప బడుచున్నది. ''స్వాధ్యాయాన్మాప్రమదః'' అధీతస్వాధ్యాయమును విస్మరించినయడల ''బ్రహ్మ హత్యా సమం జ్ఞేయం అధీతస్య చ నాశనమ్'' - స్మృతి ॥

బ్రహ్మహత్యా సదృశమయిన పాపం సంక్రమించును. గాన యెన్నడూ అధ్యయనమును విస్మరింపకుము - అని చెప్పుచున్నది. '' ఆచార్యాయ ప్రియం ధన మాహృత్య ప్రజాతన్తుం మా వ్యవచ్ఛేత్సీః'' - గురుకులవాసం పూర్తి అయిన పిమ్మట ఆచార్యునికి ప్రియమయిన సువర్ణ వస్త్రాలంకారాదులను సమర్పించి గురుకులమునుండి నివృత్తుడయి, ''ప్రజాతన్తుం మా వ్యవచ్ఛేత్సీః'' అను దానిచే సంతానము యొక్క తన్తువును యెన్నడూ విచ్ఛిన్నం చేయకుము. ''ప్రజయా పితృభ్యః'' సంతానముచే పితృ ఋణము తీర్చవలెనని చెప్పుచున్నందున ఆసంతానము యథాశాస్త్రముగా వివాహవిధిప్రకారం స్వీకరింపబడిన భార్య యందుగలిగినదయియుండవలెను గాన ''ప్రజాతన్తుమ్'' అనుదానిచే అవిరక్తుడు వివాహం చేసుకొని సంతానమును కనవలెనని కూడా చెప్పినట్లయినది. శాస్త్రీయ వివాహమనగా

''అరోగిణీం భ్రాతృమతీం కన్యా మసమానార్ష గోత్రజాః।
అవిప్లుత బ్రహ్మచర్యో లక్షణ్యాం స్త్రియ ముద్వహేత్''॥

ఇతి - యాజ్ఞవల్క్యస్మృతి.

ప్రజోత్పాదనకు ప్రతిబంధకమయిన రోగరహితురాలయిన, సోదరులతోగూడిన, సమాన ఋషి సమానగోత్రురాలు, సపిండురాలు కాకుండునట్టి, వయస్సుచేత పరిమాణముచేత తనకంటె తక్కువగా యున్నటు వంటి, ఇదివరకు యెవరికీ వాగ్దత్తం కానటువంటి,

మనోరంజకముగాయున్న కన్యను శాస్త్రోక్త ప్రకారముగా వివాహం చేసుకొని పుత్రపౌత్రాది సన్తతిద్వారా వంశ విచ్ఛేదం లేకుండునట్లు కాపాడుకొనుము. అని ఉపదేశించుచున్నది. దీనివలన ధర్మరూప, పురుషార్థము ''యారత్యర్థా, సా భార్యా న భవతి, యా భార్యా సారత్యర్థాఽపి భవతి'' అను వచనాంతరముచే భార్య రత్యర్థము కూడా యగుననుటచే కామ పురుషార్థము కూడా చెప్పబడినట్లయినది.

ఇంతవరకు ''సత్యం వద'' ఇత్యాది వాక్యములచే అహింసాసత్యాదులను పాటించవలెనని చెప్పి, ఇటుపై సత్య ధర్మాదులననుష్ఠించక పోవుటయను ప్రమాదము నెన్నడూ పొందకుము అని ''సత్యాన్నమది తవ్యమ్, ధర్మాన్న మది తవ్యమ్'' అను వాక్యములచే ఉపదేశింపబడినది. ముందు ఆచరించవలెనని చెప్పినమా ఆచరించకపోవుట యను ప్రమాదమును బొందకుము అని కూడా చెప్పుటచే చెప్పబడినవి ఆచరించకున్న దోషాధిక్యము చెప్పబడినట్లయినది. ఇంతవరకు కేవలమదృష్టార్థములయిన ధర్మములుపదేశింప బడినవి. ఇపుడు దృష్ట ప్రయోజనములు గల ధర్మములు కూడా ఉపదేవింపబడుచున్నవి. ''కుశలాన్న మది తవ్యమ్, భూత్యై న ప్రమదితవ్యమ్'' ఇత్యాది శ్రుతులచే లౌకికమయిన చికిత్సాద్యు పాయముల చేతను వైదికమయిన ''యోజ్యోగామయా వీస్యాద్యో వా కామయేత సర్వమాయురియా మిదితస్మా ఏతామిష్టిం నిర్వపేత్'' ఇత్యాది వాక్యములచే విధింపబడిన ఆయుష్కామేష్టి మున్నగు యాగ విశేషములచేతనూ శరీరారోగ్యమును కాపాడు కొనుము. లౌకిక, వైదిక, ప్రతిగ్రహ, అధ్యాపనాద్యుపాయములచేత ధన సమృద్ధిని పొందుటలో ఏమరుపాటును పొందకుము. శరీరారోగ్యము, ధన సంపద లేనిదే పరంపరగా మోక్షసాధనమయిన కర్మానుష్ఠాన మెన్నడూ సంభవింపదు. అందుచేతనే క్షేమైశ్వర్యాదిసాధనములయిన ఆయుర్వేద, అర్థశాస్త్రాదులను గూడా కలిపి ''ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వ శ్చార్థ శాస్త్రకమ్'' అను అష్టాదశ విద్యలు ధర్మ స్థానములని మీమాంసా న్యాయసుధయందు న్నిర్ణయించిరి. గాన క్షేమైశ్వర్యాదుల నుండి యెన్నడూ ప్రమాద మునుబొందకుము.

మరల అదృష్టార్థమయిన ధర్మము ''స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్'' - అను శ్రుతిచే '' అధ్యాపనము, బ్రహ్మయజ్ఞము యెన్నడూ మానకుము'' అని ఉపదేశింపబడెను. మరల చెప్పుటలో విశేషమేమనగా బ్రహ్మయజ్ఞము మరొక అనువాకములో వేదోక్తమయిన సర్వకర్మలలో నిరతిశయమయిన మహిమ గలదని బ్రహ్మయజ్ఞాతిరిక్తమయిన యే కర్మయందూ

ఆనుపూర్విగా వేదమంతయూ వినియోగింప బడదనే అభిప్రాయముతో చెప్పబడినది. మరల సామాన్య ధర్మములు చెప్పబడుచున్నవి.

''దేవపితల కార్యాభ్యాం న ప్రమదితవ్యమ్, మాతృదేవో- భవ। పితృదేవో భవ। ఆచార్య దేవో భవ। అతిథి దేవోభవ''। ఇతి పురాణోక్తములయిన వినాయక వ్రత అనన్త వ్రతాది దేవకార్యములను స్మృత్యుక్తములయిన వార్షిక పితృశ్రాద్ధములు, మహాలయశ్రాద్ధము, తీర్థ శ్రాద్ధము, అష్టకా శ్రాద్ధము, గయా శ్రాద్ధము మున్నగు పితృ కార్యములనా చరించుటలో జాగరూకతను వహించుము, అనుష్ఠించక పోవుట యను ప్రమాదమును బొందకుము, అట్టి ప్రమాదమును బొందినయడల దేవతలయొక్క పితృదేవతలయొక్కయూ ఆగ్రహమునకు పాత్రుడవ గుదువు. దానివలన అతివృష్ట్య నావృష్ట్యాది రూపమయిన ఉత్పాతములను, వంశ విచ్ఛే దరూపమయిన అనర్థము బొందగలవని శ్రుతిస్మృత్యాదులయందు వివరింపబడినది. ''మాతృ దేవో భవ, పితృదేవో భవ'' ఇత్యాది శ్రుతులు జన్మనిచ్చిన మాతాపితరులను మనకు జ్ఞానచక్షు స్వరూపమయిన విద్యను బోధించిన ఆచార్యుని, శ్రీ మహావిష్ణుస్వరూపముగా మనగృహమునకు విచ్చేసిన అతిథిని దేవభావనతో బూజింపుము, అని ఉపదేశించుచున్నది.

''ఆచార్యో బ్రహ్మణో మూర్తిః పితామూర్తిః ప్రజాపతేః।
మాతా పృథివ్యా మూర్తి స్తు భ్రాత స్వోమూర్తి రాత్మనః''॥

ఇత్యాదిస్మృతి వచనములచే ఆచార్యుడు బ్రహ్మమూర్తిగా, తండ్రి ప్రజాపతి మూర్తిగా, తల్లి పృథివీమూర్తిగా తన యొక్క సోదరుడు ఆత్మ మూర్తిగాను, వర్ణింపబడెను. మాతాపితరులయొక్క ఋణమును నూరు సంవత్సరములకయినా తీర్చుటకు శక్యముగాదని వేదములో కూశ్మాండహోమ ప్రకరణమున ''యదాపి పేషమాతరం పితరమ్ పుత్రః ప్రముదితోదయన్'' అనుమన్త్రముచే ప్రతిపాదింపబడెను. అందుచే మాతాపితరులు సజీవులు గాయున్నపుడు వారి వాక్య పరిపాలన చేసినవాడు, తదనన్తరం శ్రాద్ధాదులచే అర్చించిన వాడే పుత్రుడనిపించుకొనునని

''జీవతోర్వాక్య కరణాత్ ప్రత్యబ్దం భూరి భోజనాత్,
గయాయాం పిండదానాచ్చ త్రిభిః పుత్రస్య పుత్రతా''॥

(రామాయణమ్)

ఇంతకుముందు ''కుశలాన్నమదితవ్యమ్, భూత్యై న మదితవ్యమ్'' ఇత్యాది శ్రుతులచే

క్షేమైశ్వర్యకారణములనుండి ప్రమాదమునుబొందకుము. అని చెప్పబడినదిగాని, క్షేమసంపాదన, ఐశ్వర్యసంపాదనయు శ్రుతి స్మృత్యుక్తములకు అవిరుద్ధముగా యుండవలెనని అనగా లోకముచే గాని శాస్త్రముచేగాని నిందింపబడే హింసా చౌర్యాది కర్మలను సేవింపక తద్భిన్నములయిన శాస్త్రీయమార్గములనవలంబించవలెనని మన హితవుకోరి ఉపదేశించుచున్నది. ఇట్లే లోకములోగల ఆచారమును గ్రహించునపుడు శిష్టులయొక్క ఆచారమును గ్రహింపవలెనుగాని శాస్త్రవిరుద్ధమయిన ఆచారము గ్రహించదగినది గాదు అని ''యాన్యస్మాకగ్ం సుచరితాని। తాని త్వయోపాస్యాని, నో ఇతరాణి।'' ఇత్యాది శ్రుతులు ఉపదేశించుచున్నవి. ఇంతేకాదు మనకంటె వయో విద్యాదులచే అధికులయిన అతిథులు వచ్చినప్పుడు ముందుగా వారికి అర్ఘ్య పాద్యాదులనిచ్చి వారియొక్క ఉపదేశములను స్వీకరింపవలెనని '' యేకే చాస్మచ్ఛ్రే యాగ్ంసో బ్రాహ్మణాః। తేషాం త్వయాః సనేన ప్రశ్వసి రతవ్యమ్.'' అను శ్రుతి బోధించుచున్నది. కర్తవ్యములుగా విధింపబడిన అధ్యయనదాన, యజనములలో దానము సామాన్యముగా విధింపబడినను దానియందలి విశేషము ''శ్రద్ధయా దేయమ్, అశ్రద్ధయాక దేయమ్'' ఇత్యాది శ్రుతిభాగముచే దేశకాలపాత్ర విశేష జ్ఞానముతో శ్రద్ధగా దానం చేయవలెనని

''అశ్రద్ధ యా హుతం తపస్తప్తం-కృతం చ యత్।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ'' ॥

అను స్మృతి అశ్రద్ధగా హోమము, దానము, తపస్సుచేసినయడల అది చేయనిదానితో సమానమని, అది ఐహికాముష్మికములయి, ఉభయలోకములకు ఉపకరించక వ్యర్థమగునని గాన అశ్రద్ధగా చేయక శ్రద్ధగా దానం చేయవలెనని చెప్పుచున్నది. ఇచ్చట సాయణ భాష్యములో'' అశ్రద్ధయాదేయమ్'' అను ప్రదేశములో దేయమనే పదచ్ఛేదము నాశ్రయించి అశ్రద్ధతోనయినా దానం చేయవలెనని వ్యాఖ్యానింపబడినది. అనగా శ్రద్ధగా దానం చేసిన చో సాత్త్విక దాన ఫలము లభించును. అశ్రద్ధగా దానము చేసినచో సాత్త్వికదానఫలము రాకున్ననూ రాజస తామస దానఫలం లభించునని ''దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే'' ఇత్యాది గీతాశ్లోకములను ఉదహరించి వ్యాఖ్యానించిరి.

''శ్రియా దేయమ్, హ్రియా దేయమ్, భియా దేయమ్, సంవిదా దేయమ్'' ఇంతకుముందు శ్రద్ధగా దానంచేసినయడల ఫలాధిక్యము చెప్పబడినది గాని, ''శ్రియా'' ఇత్యాది శ్రుతులచే నీ సంపద ననుసరించి దానం చేయవలెను అనగా అధికుడు అధికముగా చేయవలెను.

వానిని చూచి సామాన్య సంసారి వృద్ధులయిన మాతాపితరులను, భార్యాపుత్రాదులను పోషించుటకు గూడ అసమర్థమగు నట్లు దానం చేయ కూడదని చెప్పబడినట్లయినది. గనుకనే మను యాజ్ఞ వల్క్యాది స్మృతులలో సంసార పోషణ కవిరుద్ధముగా దానం చేయవలెనని వివరింపబడినది. ''హ్రియా దేయమ్'' స్వల్పముగా దానం చేసిన యెడల లోకములో లజ్జా వహమగునని యోచించి యధాశక్తిగా దానం చేయవలెను. ''భియా దేయమ్'', ''యజ్ఞ ఆయుష్మాన్త్స దక్షిణాభిః యజ్ఞములో ఋత్విక్కులకు చెప్పబడిన విధానముగా దక్షిణలు యిచ్చిన, ఆయజ్ఞము ఆయుష్మత్తమగును. ఆప్రకారము ఈయనియెడల ''మృతో యజ్ఞ స్త్వ దక్షిణః'' అనగా దక్షిణలేని యజ్ఞము మృతప్రాయమని చెప్పబడుచున్నందున ఋత్విక్కులకు దక్షిణలు చెప్పబడినరీతిగా ఈయనియెడల ప్రత్యవాయము తటస్థించునని, మనయింటికి వచ్చిన అతిథికి యథాశక్తిగా దానం చేయని యెడల ప్రత్యవాయం తటస్థించుననే భయముతో దానము చేయవలెనని ''సంవిదా దేయమ్'' - సంవిత్= దేశకాల పాత్ర విశేషజ్ఞానమ్'' = దేశకాల పాత్ర విశేషజ్ఞానముతో అనగా పుణ్యక్షేత్రాదిరూపమయిన దేశమును, సూర్యోపరాగాది రూపమయిన కాలమును, వేద శాస్త్రాధ్య యనము తదుదిత కార్మానుష్ఠానము చేయు పాత్రను గుర్తించి విశేషజ్ఞానముతో దానం చేయవలెనని దీనివలన ఫలతారతమ్యముండుననే భావముతో దాన విశేషము ఉపదేశింపబడినది.

ఇంతవరకూ ప్రమాణాన్తరములచే తెలియబడని దాన విశేషములను ఉపదేశించి ఇటుపై అనుష్ఠాన కాలములో సంశయము కలిగినపుడు నిర్ణయోపాయమునుపదేశించుచున్నది. ''అధ యది తే కర్మ విచికిత్సా వావృత్త విచికిత్సా వాస్యాత్। యే తత్ర బ్రాహ్మణా స్సమ్మర్శినః। యుక్తా ఆయుక్తాః, అలూక్షాః ధర్మ కామాఃస్యుః। యధాతే తత్ర వర్తేరన్। తథా తత్ర వర్తేథాః'' ఇతి। అగ్నిహోత్ర హోమము సూర్యోదయాత్ పూర్వమా? లేక పరమా? మాతుల సుతా పరిణయనము శాస్త్రీయమా? లేక అశాస్త్రయమా? ఇత్యాద్యనేక సందేహములు కలిగినపుడు ఆ దేశములో ఆకాలములో శాస్త్రార్థనిర్ణయ సామర్థ్యము గలిగి ప్రామాణికులుగాయున్న నిత్యనైమిత్తి కాది కర్మానుష్ఠా తలయిన, క్రోధ ఆగ్రహ శూన్యులయి సర్వదా ధర్మాసక్త పరులయిన పెద్దలు ఏ మార్గమునవలంబించిరో నీవు కూడా ఆమార్గమునే అవలంబించుము. ఇట్లే నాద్యులయిన వారి విషయములో వారిని సహపఙ్క్తి భోజన వివాహాదులయందు పరిగ్రహించు సందర్భములో పై చెప్పబడిన లక్షణములు గల పెద్దలు యే విధముగా ప్రవర్తించిరో నీవు కూడా ఆవిధముగానే ప్రవర్తించుము అని.

''అథాభ్యాఖ్యాతేషు .... తథా తత్ర వర్తేథాః'' అను శ్రుతిచే బోధింపబడెను. పిమ్మట యీ ఉపదేశ గ్రంథ ముగింపు సందర్భమున ఏష ఆదేశః, ఏష ఉపదేశః, ఏషా వేదోపనిషత్, ఏతదను శాసనమ్, ఏవము పాసితవ్యమ్, ఏవము చైదపాస్యమ్'' అను భాగము ఇంతవరకు ''సత్యం వద'' అని ఆరంభించి ఉపదేశించిన ధర్మసముదాయమును శ్రుత్యాత్మక విధిరూపమయిన ఉపదేశముగా, స్మార్త విధిరూపమయిన ఉపదేశముగా, వేదరహస్యరూపమయిన ఈశ్వరాజ్ఞారూపముగా గ్రహించి అనుష్ఠించి తీరవలెనని మనం మోక్ష రూపమయిన ఉత్తమపురుషార్థముబొందునట్లు మన జీవనవిధానమును జాగ్రత్తగా ఆధ్యాత్మిక వికాసమునకభిముఖముగా పయనించునట్లు మలచుకొని జీవితమును సార్థకం చేసుకొనవలసినదిగా భగవత్ స్వరూపమయిన వేదము సహృదయతతో ఉపదేశించుచున్నదని గ్రహించి, దాని ప్రకారమాచరించి తరించవలెను.



వేదవాఙ్మయం - స్త్రీగౌరవం

శ్రీ సముద్రాల లక్ష్మణయ్య
తిరుపతి

సమాజంలో స్త్రీ యొక్క స్థానం ఎలాంటిది? అన్న విషయంలో యుగయుగాలనుండి ప్రపంచమంతటా పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కొందరు స్త్రీని భోగ్యపదార్థంగా, విలాసవస్తువుగా పరిగణిస్తే మరికొందరు ఆదిశక్తిగా, పూజ్యదేవతగా భావించారు. ఇప్పటికీ ఈ చర్యకు పూర్తి విరామం లభించలేదు.

అయితే వేదభూమిగా ప్రసిద్ధమైన ప్రాచీన భారతావనిలో స్త్రీ ఎలాంటి స్థితిలో ఉండేది? సమాజం ఆమెను ఆ కాలంలో ఎలా గౌరవించేది? అన్న అంశాల్ని మనం సావధానంగా పరిశీలించాలి. అలా పరిశీలించి తత్త్వం తెలుసుకోవడానికి ఆకాలానికి చెందిన వేదవాఙ్మయమే ఆధారమై వున్నది. ఆ వాఙ్మయాన్ని క్షుణ్ణంగా పరిశోధిస్తే యథార్థం వెలుగులోకి వస్తుంది.

స్త్రీజీవితాన్ని కన్య, భార్య, తల్లి అని ప్రధానంగా మూడు దశలుగా విభజించవచ్చు. వివాహం జరిగే వరకు కన్య పితృసంరక్షణలో వుంటుంది. ఈ దశలో ఆమె ఇంటి పనులలో తల్లిదండ్రులకు సాయపడుతుంది.

అతిప్రాచీనకాలంలో కన్యలకు ఉపనయనసంస్కారం గూడా జరిగేదని, వారికి వేదాధ్యయనార్హత ఉండేదని ''పురా కల్పే కుమారీణాం మౌంజీ బంధన మిష్యతే'' ఇత్యాది స్మృతి వచనాలవల్ల తెలుస్తున్నది. వేదవిద్యలో నిపుణలైన మహిళలెందరో మనకు ప్రాచీన వైదిక వాఙ్మయంలో కనిపిస్తున్నారు.

స్త్రీ జీవితంలో వివాహ సంస్కారం చాలా ముఖ్యమైనది. పురుషుడు విధ్యుక్తంగా స్త్రీని చేపట్టకపోతే అతడు పూర్ణుడు కాజాలడని శతపథబ్రాహ్మణంలో స్పష్టంగా చెప్పబడింది. 'యావజ్జాయం ని విందతే అసర్వో హి తావద్భవతి'.

వైదిక సంప్రదాయంలో యజ్ఞక్రియా కలాపం అత్యంత ముఖ్యమైనది. యజ్ఞం అనేక ప్రయోజనాలను సమకూరుస్తుంది. అయితే గృహస్థుడు కానివానికి యజ్ఞాధికారం లేదని 'అయజ్ఞోవా ఏష అపత్నీకః' అని శ్రుతి చెప్పింది.

అందుకే రాముడు కాంచన సీతను తయారు చేసుకొని అశ్వమేధం చేశాడు.

''పత్నీ'' అనే శబ్దం యజ్ఞ సంబంధం కల స్త్రీకే ప్రయోగించాలని ''పత్యుర్నో యజ్ఞ సంయోగే'' అన్న వ్యాకరణ సూత్రం విధిస్తున్నది. యజ్ఞఫల భోగార్హత కూడా పత్నికే ఉన్నది. దీనిని బట్టి గృహస్థ ధర్మములో ''గృహిణికి'' వైదిక సంప్రదాయం ఎంత గౌరవమిచ్చిందో తెలుసుకోవచ్చు.

ఇల్లు ఇల్లు కాదు; ఇల్లాలే ఇల్లు ('న గృహం గృహమిత్యాహుః గృహిణీ గృహముచ్యతే') అన్న స్మృతివచనం కూడా సంసారంలో గృహిణికి ఉన్న సమున్నత స్థానాన్ని స్పష్టంగా నిర్దేశిస్తున్నది.

అంతేకాదు పున్నామనరకంనుండి రక్షించే పుత్రుణ్ణి పొందటానికి భార్య అవసరమవుతున్నది. ''స్త్రియా విరహితా సృష్టిర్జన్తూనాం నోపపద్యతే'' అన్నట్లు కోట్లాది జననానికి స్త్రీ ప్రధాన సాధనం.- అందుచేత గృహస్థుడైనవానికి గృహిణి పరమాదరణీయ వ్యక్తి అనడంలో సందేహం లేదు.

ఇక మాతృ స్థానంలో ఉన్న స్త్రీ విషయంలో వేద వాఙ్మయం ఏమంటున్నదో వినండి! -

''మాతృ దేవో భవ, పితృ దేవో భవ,
ఆచార్య దేవో భవ, అతిథి దేవో భవ!!''

అని వేదం తండ్రికంటే, ఆచార్యునికంటే, అతిథికంటే కూడా మొదటి దేవతగా ఆరాధింపతగినది మాతృమూర్తి అని స్పష్టంగా విధించింది. స్త్రీ విషయంలో వేదం ఎంత ఉదాత్తంగా ఉన్నదో దీనినుండి గ్రహించవచ్చు.

ఈ వేదవచనాన్ని ఆధారంగా గ్రహించి మనువు

''ఉపాధ్యాయాన్ దశాచార్యః ఆచార్యాణాం శతం పితా ।
సహస్రం తు పితౄన్ మాతా గౌరవేణాతిరిచ్యతే''॥

అని చెప్పాడు అంటే పదిమంది ఉపాధ్యాయులకంటే ఒక ఆచార్యుడు, నూరుమంది ఆచార్యులకంటే ఒక తండ్రి, వెయ్యిమంది తండ్రులకంటే ఒక్క తల్లి గౌరవంలో అధికురాలు అని తాత్పర్యం.

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ ....'

ఇత్యాది పురాణ వచనాలు గూడా ఈ విషయాన్నే ధ్రువీకరించాయి.

అందుకే సర్వసంగ పరిత్యాగం చేసిన సన్న్యాసి, తురీయాశ్రమం స్వీకరించిన తరువాత అందరికి వందనీయుడవుతాడు. చివరికి దీక్షనిచ్చిన గురువు గూడా అతనికి నమస్కరిస్తాడు. కాని ఆ సన్న్యాసి తన తల్లికి నమస్కరించాలి అని శాస్త్రం విధించింది.

''గురుణాం చైవ సర్వేషాం మాతా పరమో కో గురుః''

అని తల్లికున్న గురుత్వాన్ని శాస్త్రాలు ముక్త కంఠంతో అంగీకరించాయి.

వేద కాలంలో స్త్రీలలో బ్రహ్మవాదినులు కొందరు ఉండేవారు. వారికి కొన్ని వేద సూక్తాలు సాక్షాత్కరించాయి. ఋగ్వేద దశమ మండలంలో 39-40 సూక్తాలు ఘోష అనే బ్రహ్మవాదినికి గోచరించాయి. ఇంద్రాణి, అపాల, రోమశ, శ్రద్ధ, యమి, సావిత్రి, సూర్య, అనే మహిళామణులకు మంత్ర దర్శనం సిద్ధించింది. అగస్త్యుని ధర్మపత్ని లోపాముద్ర భర్తతో సహా వేదసూక్తదర్శనం చేసింది. దీనివల్ల స్త్రీలు వైదికయుగంలో ఎంత ప్రాముఖ్యం కల్గి ఉండేవారో ఊహించవచ్చు.

అంతే కాదు, మహాసభలలో ప్రవేశించి దిగ్దంతులైన ఋషులతో కూడ బ్రహ్మజ్ఞాన విషయంలో వాదించిన స్త్రీలు లేకపోలేదు. ఇందుకు గార్గి ప్రథమోదాహరణ. ఆమె జనకుని సభలో యాజ్ఞవల్క్య మహర్షితో విజయవంతంగా వాదించి స్త్రీ జాతి గౌరవాన్ని ఇనుమడింప జేసింది.

యాజ్ఞవల్క్యుడు తన ధర్మపత్ని ఐన మైత్రేయికి చేసిన ఉపదేశం బృహదారణ్యకోపనిషత్తులో చాలా ఆసక్తిజనకమైనది. ''అమృతత్వాన్ని ప్రాప్తింపచేయని ప్రాపంచిక పదార్థాలతో నాకేమి పని'' ('యేనాహం నామృతాస్యాం కిమహం తేన కుర్యామ్') అని ఆమె భర్తను ప్రశ్నించింది. ఆమె జిజ్ఞాసకు మెచ్చుకొని యాజ్ఞవల్క్యుడు ఆమెకు పరమ రమణీయమైన

పద్ధతిలో ఆత్మతత్త్వ ప్రబోధం చేస్తాడు. అలాగే కపిలమహర్షి తన తల్లి ఐన దేవహూతికి తత్త్వోపదేశం చేసినట్లు భాగవతాది గ్రంథాలనుండి తెలుస్తున్నది. దీనినిబట్టి జిజ్ఞాసగల నారీమణులు ఆకాలంలో వేదవేదాంత విద్యలను చక్కగా అధ్యయనం చేసేవారని గ్రహించవచ్చు.

బ్రహ్మచారిణులైన స్త్రీలకు గార్గి మున్నగువారు, గృహస్థులైన వనితలకు చూడాల మొదలైనవారు, వానప్రస్థాశ్రమంలోని మహిళలకు మైత్రేయీ ప్రభృతులు, సన్న్యాసినులకు సులభాదులు ఆదర్శంగా స్వీకరింపదగివున్నారు.

చూడాల తన భర్త శిఖిధ్వజునకు ఆత్మతత్త్వం బోధించింది. ఈ విషయం విపులంగా యోగవాసిష్ఠంలో చూడవచ్చు. మదాలస తనగర్భములో పుట్టిన శిశువులు మరొక తల్లి గర్భములో ప్రవేశించరాదన్న నిర్ణయంతో వారిని చిన్నతనంనుండి నివృత్తి మార్గంలో తీర్చిదిద్దింది.

శుద్ధోసి బుద్ధోసి నిరంజనోసి
సంసార మాయా పరివర్జితోసి ।
సంసార స్వప్నాం త్యజ మోహనిద్రాం
మదాలసా వాక్యమువాచ పుత్రమ్ ॥

అని ఆమె ఉగ్గుపాలతో పిల్లలకు ''నీవు శుద్ధుడవు, బుద్ధుడవు, దోషరహితుడవు, సంసార మాయ అంటనివాడవు, ఈ మోహనిద్రనుండి లెమ్ము'' ...... ఈ రీతిగా తత్త్వం బోధించి వారిని మోక్షమార్గగాములను చేసింది.

ఈ విధంగా పరిశీలిస్తే ప్రాచీనమైన వేదవాఙ్మయంలోను, దానికి అనుబంధమైన సాహిత్యములోను స్త్రీలకు ఎంతో సమున్నతమైన స్థానం ఉండేదని స్పష్టమవుతున్నది. అందుకే ''యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా'' - ''స్త్రీలు పూజింపబడేచోట దేవతలు క్రీడిస్తారు'' అని మనువు చెప్పాడు.

వేదసారమైన గీతలో శ్రీ కృష్ణ భగవానుడు స్త్రీలలో తాను ఏ రూపంలో ఉన్నాను అని వివరిస్తూ ''కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా'' అని తాను వారితో కీర్త్యాది రూపంతో ఉన్నట్లు పేర్కొన్నాడు.

అందువల్ల వైదికవాఙ్మయంలో స్త్రీలకు మహోన్నతమైన గౌరవం ఉండేదని గ్రహించవలసి ఉన్నది. అలాంటి గౌరవాన్ని మరలా పునరుద్ధరించటానికి ఎడతెగని కృషిచేయాలి.



వేదవాఙ్మయంలో ఆతిథ్యం

ఆంగ్లమూలం - శ్రీ ఎమ్. పి. డిగ్వేకర్‌జీ
తెలుగు సేత - ప్రొఫెసర్ శివలంక శ్రీరామచంద్రమూర్తి

భారతీయసంస్కృతిలో ఏ సంప్రదాయాన్ని, ప్రాచీన భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యంగల దానినిగా భావించి గౌరవించేవారని ప్రశ్నిస్తే, 'అతిథులను ఆదరించి ఆతిథ్యం ఇవ్వటం (అతిథులకు ఆహారాది సమస్త సౌకర్యాలు కల్పించటం) అనే సంప్రదాయాన్ని' అని నిస్సందేహంగా జవాబు చెప్పవచ్చు. రామాయణం, మహాభారతం, 18 పురాణాలు, ధర్మసూత్రాలు, గృహ్యసూత్రాలు, సమస్త స్మృతివాఙ్మయమే కాక, జైన, బౌద్ధ వాఙ్మయం యావత్తూ కూడా ' ఆతిథ్యం ఇవ్వటం' అనే సంప్రదాయాన్ని ప్రశంసించటమే కాక, అది మానవుడి కర్తవ్యం అని కూడా ముక్తకంఠంతో ఉద్ఘోషిస్తున్నది. ప్రాచీన భారతీయులు ఆతిథ్యం ఇవ్వటాన్ని 'అతిథియజ్ఞం' అనే ప్రముఖ ధార్మిక కర్తవ్యంగా పరిగణించి, దానిని గృహస్థు ప్రతి దినం ఆచరించవలసిన పంచమహాయజ్ఞాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ' ఆతిథ్యం ఇవ్వటం' అనే సంప్రదాయాన్ని ఎంతగానో ప్రశంసించిన సందర్భాలు ప్రాచీనవాఙ్మయంలో కోకొల్లలు.

ఈ వ్యాసంలో ' ఆతిథ్యం ఇవ్వటం' అనే సంప్రదాయం అర్వాచీన కాలంలో ప్రాచుర్యం పొందినదా లేక ''వేదోఽఖిలో ధర్మమూలమ్'' అన్నట్లు వేదకాలం నుంచే ఉన్నదా అన్న విషయాన్ని పరిశీలిద్దాం. ' ఆతిథ్యం ఇవ్వటం ఎలా'? అన్న విషయాన్ని గురించి చర్చించే సందర్భాలలో పైన పేర్కొన్న రామాయణ, మహాభారతాది గ్రంథాలు తరుచుగా వేదోక్త విషయాలని ప్రమాణంగా ఉటంకించినాయి. ఉదాహరణకు మహాభారతంలో '' అర్ఘ్య పూర్వేణ విధినా వేదోక్తే నాభ్యపూజయత్'' (12-328-2), 'వేదోక్త్యనుసారంగా

అర్ఘ్యపూర్వకంగా పూజించి' నట్లు పేర్కొన బడటం గమనించతగింది. కనుక వేదవాఙ్మయంలో ఆతిథ్యాన్ని గురించి ఏ సాక్ష్యాధారాలు లభిస్తున్నాయి, ఈ సంప్రదాయాన్ని అనుసరించినందువలన ఉత్పన్నమైన సామాజికస్థితి ఏమిటి అనే విషయాల్ని తెలుసుకోవలసి ఉంది.

వేదవాఙ్మయంలో ఋగ్వేదం ప్రాచీనతమమనేది విదితపూర్వమే. ఋగ్వేదంలోని వేర్వేరు మండలాల్లో 'అతిథి' అన్న పదం 45 సార్లు కనిపిస్తున్నది. సాధారణంగా ఈ పదం అగ్నికి విశేషణంగా గాని, ఉపమానంగా గాని వాడబడింది.

(ఉదా: ''విశ్వేషామతిథిర్మానుషాణామ్'' - ఋగ్: 4-1-20).

యాస్కాచార్యులు అతిథిపదానికి 'అత్' ని ధాతువుగా పేర్కొన్నారు. 'అత్' అంటే 'సతత గమనశీలమైన'' (''అత్ సాతత్యగమనే'') అని అర్థం. అంటే 'సతతగమన శీలుడైన వ్యక్తి' అని భావం. ''అతిథిరభ్యతితో గృహాన్ భవతి--- అభ్యేతి తిథిషు పరకులాని ఇతి వా గృహాణి ఇతి వా'' - 'గృహస్థు ఇంటికి పౌర్ణమ్యాది తిథులలో వెళ్ళే వ్యక్తి గనుక అతిథి'

యజ్ఞాలలో వివిధ దేవతలకు ఉద్దేశించిన హవిస్సులను అగ్నికి సమర్పిస్తారు. కనుకనే అగ్నిని దేవతల ముఖంగా పరిగణిస్తారు (''అగ్నిర్వై దేవానాం ముఖమ్''). ఆయా దేవతలకు ఉద్దేశించబడిన హవిస్సులను వారికి అందించటానికి అగ్ని ఎన్నోసార్లు వారివద్దకు వెళ్తూ ఉంటాడు. అందువలననే అగ్నిని 'అతిథి' లేక 'సతతగన్తా' (సతతగమన శీలుడు) అని వ్యవహరిస్తారు.

సాయణాచార్యులు కూడా అగ్నిని అతిథిగా పేర్కొనే సందర్భంలో రెండువిధాలుగా అన్వయించారు: ''అతిథివత్ నామ అభ్యాగతవత్ పూజ్యః'' (అతిథి వలె అర్చించబడదగిన వాడు) అనీ, ''సతతగమన శీలః'' (సదా గమనశీలుడు) అనిన్నీ.

'అతిథి' అన్న పదమే కాక 'ఆతిథ్యం' అన్న పదం కూడా 'అతిథి మర్యాదలు చేయటం' అనే అర్థంలో ఋగ్వేదంలో నాలుగుసార్లు కనిపిస్తున్నది. ఈ రెండు పదాలూ కూడా ఎంత అత్యంత సహజరీతిలో ప్రయోగించబడినాయంటే, ఆ పదాలని ఉపమానాలుగా వాడినప్పుడు ఉద్దేశించిన విషయం మనకు సుస్పష్టమౌతుంది. దీనివలన ఋగ్వేదకాలంనాటికే అతిథిసేవ అనే ఆచారం సమాజంలో స్థిరపడినట్లు మనకు అవగతమౌతున్నది.

సాయణాచార్యులు అతిథి, ఆతిథ్యం అనే రెండు పదాలనే గాక 'అతిథిగ్వ' అనే మరో పదానికి కూడా అర్థాన్ని వివరించారు. వారి ప్రకారం అతిథిగ్వ పదానికి ఈ కింది అర్థాలు ఉన్నాయి :

1) అతిథిసేవ చేయటంలో పేరెన్నికగన్నవాడు.

2) ఎవరివద్దకైతే అతిథులు వెళ్తారో అతడు ('అతిథిభిః గన్తవ్యః').

3) అతిథులను అర్చించుటకు వెళ్ళేవాడు ('అథవా పూజార్థమ్ అతిథీన్ గచ్ఛతి ఇతి').

4) ఆతిథ్యం కొరకే ఆవులను కలిగి ఉన్నవాడు ('అథవా ఆతిథ్యార్థాః గావః యస్య సః').

ఈ చివరిది దివోదాస మహారాజును ప్రశంసించే సందర్భంలో వాడబడింది.

'ప్రజలంతా సోదరబంధంతో బద్ధులైనవారు' అనేదే ఆతిథ్యం అన్నపదంలో అంతర్లీనంగా ఉన్న భావన అని అనిపిస్తుంది. కనుకనే అలిసిపోయినవారికి కూర్చోవటానికి ఆసనం ఇవ్వటం, ఆకలి గొన్నవారికి ఆహారం సమకూర్చటం, దాహార్తులకు పానీయాదులు అందించటం అనేవి ' ఆత్మోపమ్య' (ఇతరుల సుఖదుఃఖాలలో వారికి తోడై నిలవటం) సిద్ధాంతానికి అనుగుణంగా ఉన్నాయి. ఈ భావన కేవలం ఊహాజనితమైనదికాదు.

ఈ సంప్రదాయం అన్నసూక్తంలో విపులంగా వర్ణించబడింది. కేవలం తనకోసమే తాను అన్నట్లుగా బతికేవాడు మహాపాతకుడని అన్నసూక్తం పేర్కొంటున్నది :

''మోఘ మన్నం విందతే అప్రచేతాః
సత్యం బ్రవీమి వధ ఇత్స తస్య।
కార్యమాణం పుష్యతి నో సఖాయం
కేవలాఘో భవతి కేవలాదీ ॥''

(ఋగ్వేదం 10-117-6)

తన స్నేహితులకు, పరిచితులకు, అవసరంలో ఉన్నవారికి సదా సహాయపడుతూ ఉండటమే ఎవరికైనా ధనం ఉన్నందుకు నిజమైన ప్రయోజనమని స్పష్టంగా పేర్కొనబడింది.

ఈ సంప్రదాయానికి అనుగుణంగానే ధనవంతులు తప్పనిసరిగా కానుకలనీ, బహుమానాలనీ విరివిగా ఇచ్చేవారని ఋగ్వేదంలో ఉన్న అనేక ప్రమాణాలవలన సుస్పష్టమౌతున్నది. ఋగ్వేదంలో 40 సూక్తాలలో అనేక చక్రవర్తుల దానగుణాన్ని ప్రశంసించటం, దానాలను గురించి పేర్కొనటం మనం గమనించవచ్చు.

యజుర్వేదంలో సోమయాగాన్ని వివరించే సందర్భంలో అతిథికి గౌరవపూర్వకంగా చేసే ఇష్టి - ఆతిథ్యేష్టి - ని గురించిన ప్రసంగం ఉంది. సోమయాగంలో క్రీతమైన సోమలతను యాగశాలకు తెచ్చేటప్పుడు యాగశాల ద్వారంవద్ద ఈ ఆతిథ్యేష్టి నిర్వహించబడుతుంది. సోమలతను చక్రవర్తిగా భావించి, చక్రవర్తికి చేసినట్లే సోమలతకూ రాజోచితమైన సకల అతిథి మర్యాదలను చేయాలని నిర్దేశించబడింది.

అథర్వ వేదం అతిథి ప్రాముఖ్యాన్ని వివరించిన తర్వాత అతిథికి చేయవలసిన వివిధ మర్యాదలను వివరించింది. ఈ సందర్భంలో ఈ మర్యాదలను యజ్ఞనిర్వహణలోని వివిధ క్రియలతో పోల్చటం జరిగింది. ఇందువల్ల ఆతిథ్యమనే యజ్ఞాన్ని గురించిన అనేక విషయాలు మనకు స్పష్టమౌతున్నాయి.

అతిథిని ఆహ్వానించటం, పాదహస్త ప్రక్షాళనకు జలాన్ని అందించటం, విశ్రమించటానికి అవసరమైన సౌకర్యాలతో వసతి కల్పించటం, స్వాదిష్టమైన ఆహారాన్ని సమకూర్చటం, కానుకలను సమర్పించటం, అతిథి తిరిగి వెళ్ళేటప్పుడు అతడికి వీడ్కోలు ఇస్తూ కొంతదూరం అతడిని అనుసరించటం అతిథికి చేయవలసిన సత్కారాలలో కొన్ని. అతిథికంటే ముందుగా గృహస్థు భుజించటం నిషిద్ధం. దీర్ఘాయువు, సమాజంలో గౌరవప్రదమైన స్థానం లభించటం, మరణానంతరం దివ్యలోకప్రాప్తి అతిథిసత్కారం వలన కలిగే ఫలితాలు. అతిథికంటే ముందుగా భుజించే గృహస్థుకు ధనహాని కలుగుతుందనే విశ్వాసం ఉన్నది. వేద పారంగతుడైన శ్రోత్రియ బ్రాహ్మణుడు ఉత్తమ అతిథిగా పేర్కొనబడినాడు.

కులవ్యవస్థకు బాహిరుడైన వాడిని (outcaste) వ్రాత్యుడుగా పరిగణించారు. అయితే అథర్వవేదంలోని 12 వ కాండలో విద్వాంసుడూ, పవిత్రుడూ అయిన వ్రాత్యుని గౌరవించే విషయమై ఒక ప్రస్తావన ఉంది. సాధారణంగా అతిథి ఒక్క రాత్రి మాత్రమే నివసిస్తాడు. అయితే విద్వాంసుడూ, పవిత్రుడూ అయిన వ్రాత్యుడు ఎన్ని ఎక్కువ రోజులు నివసిస్తే అంత ఎక్కువ పుణ్యం గృహస్థుకు లభిస్తుందట.

ఐతరేయ ఆరణ్యకం ధనవృద్ధినికోరే వైశ్యుణ్ణే గురించిన ప్రస్తావనలో ''విశో విశో వో అతిథిమ్'' అని పేర్కొంటున్నది (ఋగ్వేదం: 8-74). అతిథిపదం పేదరికాన్ని సూచిస్తుందని పూర్వపక్షం. కనుక అభివృద్ధిని కోరుకొనటాన్ని సూచించే సందర్భంలో అతిథిపదాన్ని వాడకూడదని ఆ పక్షం వాదం. అయితే అతిథిని సత్కరించటానికి అతిథియొక్క పేదరికం

కారణం కాదనీ, అతని ఉత్తమ గుణాలేననీ (''యో వై భవతి యః శ్రేష్ఠతమా శ్రుతే స వా అతిథిర్భవతి'' - తైత్తి రీయ ఆరణ్యకం - అ-1-1-1), కనుకనే పేదవాడైనప్పటికీ వ్యక్తి సద్గుణసంపన్నుడుకాకపోతే అతడు సత్కారానికి అనర్హుడనీ (''న వా అసన్తమతి శయాయాఽఽద్రియన్తే'' - తైత్తిరీయ ఆరణ్యకం - అ-1-1-1) సిద్ధాంతపక్ష నిర్ధారణ.

అతిథిసత్కార కర్తవ్యవిషయంగా కఠోపనిషత్తులోని నచికేతోపాఖ్యానం వల్ల అనేక విషయాలు తెలుస్తున్నాయి. పితృవాక్యపాలకుడైన నచికేతుడు యమపురికి వెళ్ళాడు. అదే సమయానికి యముడు బ్రహ్మలోకానికి వెళ్ళి ఉండటంవల్ల నచికేతుడు యమపురిలో మూడు రాత్రులు అతనికోసం నిరీక్షిస్తూ ఉండిపోవలసి వచ్చింది. యముడు బ్రహ్మలోకం నుండి తిరిగి రాగానే యమపత్ని, మంత్రులు, ''వైశ్వానరః, ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్।'', ('బ్రాహ్మణుడైన అతిథి అగ్ని వలె ఇంట్లో ప్రవేశిస్తాడు') అని యముడితో చెప్పారు.

అతిథి సాక్షాత్తూ అగ్నిస్వరూపుడనీ, పాదప్రక్షాళనకు జలాన్నివ్వటం, కూర్చోటానికి ఆసనం సమకూర్చటం వంటి సముచిత అతిథి సత్కారాలు చేయకపోతే అతడు గృహస్థు యొక్క గృహాన్నే దహించివేస్తాడని నమ్మకం. కనుక, యముడు నచికేతుణ్ణి యథావిధిగా సత్కరించి, ''అతిథిగా పూజార్హుడవైన నీవు మూడు రాత్రులు నిరాహారివై ఉండిపోవలసి వచ్చింది కనుక నీవు మూడు వరాలు కోరుకోవలసింది'' (''తిస్రో రాత్రీ యదా వాత్సీర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్నతిథిర్నమస్యః। నమస్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తు తస్మాత్ ప్రతి త్రీన్ వరాన్ వృణీష్వ''।- కఠోపనిషత్- 1-1-9) అని సవినయంగా అర్థించాడు.

అగ్నిహోత్రి అయినవాడు అతిథిసత్కారంతో సహా నిర్దిష్టమైన సమస్త కర్తవ్యాలనీ నిర్వర్తించనట్లయితే అతడి సప్తలోకాలూ నశిస్తాయని ముండకోపనిషత్తు చెప్తున్నది, (''యస్యాగ్నిహోత్రమ్........అతిథి వర్జితం చ।........ ఆసప్తమాం స్తస్య లోకాన్ హినస్తి॥'' -1-2-3).

ఈ పైన పేర్కొన్న ఉదాహరణలవలన బ్రాహ్మణులు, తత్రాపి వేదవిదులైన వారూ, పవిత్రులైన వారూ మాత్రమే అతిథిసత్కారార్హులని సూచితమౌతున్నప్పటికీ, అతిథి సత్కారమనే సంప్రదాయం వెనుక మానవులంతా ఒక్కటే అన్న భావన నుండి కలిగిన కర్తవ్యనిష్ఠే మొదటినుంచీ ఉన్నదని మనం నిర్ద్వంద్వంగా నిర్ణయించవచ్చు.

తైత్తిరీయారణ్యకం పంచమహాయజ్ఞాల్ని ఈ విధంగా నిర్దేశిస్తున్నది -

''పంచ వా ఏత్ మహాయజ్ఞాః సతతి ప్రతాయన్తే
సతతి సన్తిష్ఠన్తే దేవయజ్ఞః పితృయజ్ఞో
భూతయజ్ఞో మనుష్య యజ్ఞో బ్రహ్మయజ్ఞ ఇతి'' (-2-10-10)

ఈ పంచయజ్ఞాలు నిత్యకర్మలు. దేవతలను ఉద్దేశించి హోమాగ్నికి పవిత్రసమిధలను సమర్పించటం దేవయజ్ఞం. పిండప్రదానాలు, తర్పణల ద్వారా పితృదేవతలకు తృప్తి చేకూర్చటం పితృయజ్ఞం. వైశ్వదేవ సందర్భంగా కాకులకు అన్నపుపిడచలను వేయటం భూతయజ్ఞం. వైశ్వదేవానంతరం అతిథులకు ఆహారాదులు అర్పించటం మనుష్యయజ్ఞం. వేదాధ్యయనం చేయటం బ్రహ్మయజ్ఞం.

ఈ సందర్భంగా అతిథులకు ఆహారాదులు అర్పించటాన్ని మనుష్యయజ్ఞంగా పేర్కొనటం గమనార్హం. ఇందువల్ల మానవుడు తోటి మానవునికి తాను ఋణపడి ఉన్నానని గ్రహించి, ఆ ఋణాన్ని తీర్చుకొంటున్నాడనే దీని భావమని స్పష్టమౌతున్నది. మనుస్మృతికూడ అతిథిని సత్కరించటమే 'నృయజ్ఞమ'ని చెప్తున్నది (''నృయజ్ఞోఽతిథి పూజనమ్'').

'నిత్య కర్మలనాచరించటం' అన్న విషయంలో గమనించతగిన ఒక వైచిత్రి ఉన్నది. ఈ నిత్యకర్మలను అనుష్ఠించనట్లయితే పాపం కలుగుతుంది. అయితే, ఈ నిత్యకర్మలను యథావిధిగా ఆచరించటం వలన తప్పక పుణ్యం కలుగుతుందనేది ఏమీ లేదు. అవి ఫలితాన్నాశించకుండా తప్పనిసరిగా నిర్వర్తించవలసిన నిత్య కర్మలు.

ఏ పుణ్యమూ కలగనప్పుడు ఈ నిత్య కర్మలను ఎందుకు ఆచరించాలి? అనేది సహజంగా ఉదయించే ప్రశ్న. దీనికి జవాబు 'ఋణశోధ' ('ఋణాన్ని తీర్చుకోవటం') అన్న భావనలో ఉన్నది. మనం ధనరూపంగా చేసిన ఋణాన్ని ధనరూపంగానే తీర్చివేయటంవల్ల మనకు ప్రతిఫలంగా లభించేది ఏముంటుంది? చేసిన ఋణాన్ని తీర్చివేయటమే మనకు లభించే ప్రతిఫలం.

శతపథ బ్రాహ్మణం ఇలా అంటున్నది-

*''ఋణం హ వై జాయతే యోఽస్తి। స జాయమానః।
ఏవ దేవేభ్యః ఋషిభ్యః పితృభ్యో మనుష్యేభ్యః'' ॥* (1-7-2-1).

మానవుడు తన పుట్టుక తోనే నాలుగు ఋణాల్ని మోసుకొని వస్తాడు. అవి దేవఋణం, ఋషి ఋణం, పితృ ఋణం, మనుష్యఋణం. యజ్ఞాలను నిర్వహించటం ద్వారా దేవ ఋణాన్నీ, స్వాధ్యాయం ద్వారా ఋషి ఋణాన్నీ, సంతానం పొందటం ద్వారా పితృణాన్నీ, అతిథులను ఆదరించటం ద్వారా మనుష్యఋణాన్నీ మానవుడు తీర్చుకోగలుగుతాడు. దీనినిబట్టి మనిషికి 'తన తోటి మానవుడిపట్లా, సమాజంపట్లా గల కర్తవ్యాన్ని నెర వేర్చు కోవాలి' అన్న భావనే ఈ ఆతిథ్యం అనే సంప్రదాయానికి మూలమని నిర్ధారణ అవుతున్నది.

'ఋణం తీర్చుకోటం' అన్న భావన మన ప్రాచీన మహర్షుల, న్యాయశాస్త్రకర్తల నిశితమైన అంతర్దృష్టికి ఒక నిదర్శనం. 'సర్వేజనాస్సుఖినో భవన్తు' అన్న ధ్యేయంతో, సమాజంలో ఒకడైన వ్యక్తి, సమాజంలో తన ఉనికి సాధ్యం కావటానికి, తను సుఖంగా జీవించటానికి కారకులైన వారందరియెడల కృతజ్ఞతను ప్రదర్శిస్తూ, తద్ద్వారా సమాజం సుఖసంతోషాలతో వృద్ధిపొందేలా ప్రవర్తించటానికి అనుగుణంగా మానవుడిని తీర్చి దిద్దటమే ప్రాచీనమహర్షుల మహత్తర ఆకాంక్ష. ఆ ఆకాంక్షతోనే వారు కొన్ని కర్తవ్యాలను మానవుడికి నిర్దేశించారు.

మొట్టమొదటగా భగవంతుడు తన అనంతమైన కృపతో పంచభూతాత్మకమైన విశ్వాన్ని సృజించాడు. అంతేకాదు, మానవుడి మనుగడకు అవసరమైన ఎన్నో సౌకర్యాలను ప్రసాదించాడు. కనుక ఆ భగవంతుడియెడల తన కృతజ్ఞతను ప్రకటించుకోటం, అతడిని నిరంతరం తన స్మృతిపథంలో నిలుపు కోటం, నిత్యం పూజించటం మానవుడి ప్రథమకర్తవ్యంగా నిర్దిష్టమైంది.

ప్రాచీన ఋషులు తమ కఠోరపరిశ్రమవలన వ్యవసాయంద్వారా ధాన్యాదులు సమకూర్చుకోటాన్ని, పత్తిని ఉపయోగించి దుస్తులు తయారు చేసుకోటాన్ని కనుగొన్నారు. ఇంకా మనకు ఎంతో విజ్ఞాన ఖనిని అన్వేషించి అందించారు. ఈ విజ్ఞానాన్ని మనం గ్రహించి, మన తర్వాతి తరాలవారికి అందించటం ద్వారా మన ప్రాచీన ఋషులకు కృతజ్ఞతను ప్రదర్శించుకోవాలి. ఇదే మనకు వారు ఆదేశించింది.

మన పితృ, పితామహ, ప్రపితామహాదులనుండి ప్రజాతంతువు అవిచ్ఛిన్నంగా సాగివస్తుండటంవలననే మన ఉనికి సాధ్యమైంది. మనం మన పూర్వులపట్ల కృతజ్ఞత ప్రదర్శించాలంటే, పుత్ర సంతానాన్ని పొంది, జాతి మనుగడకు సాయపడాలనేదే ప్రాచీన ఋషుల నిర్దేశం.

చివరగా చెప్పాలంటే, మానవుడు సంఘజీవి. తన పాటికి తాను ఏకాకిగా జీవించలేడు. వ్యవసాయం, వర్తక వ్యాపారాలు, వృత్తులు మానవుడి జీవితాన్ని సుఖమయం చేస్తున్నాయి. కనుక మానవుడు సమాజంపట్ల కృతజ్ఞుడై ఉండాలనటం సహజం. అందువల్లనే అతిథిని సమాజానికి ప్రతినిధిగా భావించి అతడిని సమాదరించాలని ప్రాచీనఋషుల ఆదేశం.

ఈ కృతజ్ఞత అనే భావం మనకు మరి కొన్ని చోట్ల కూడ కన్పిస్తున్నది. తైత్తిరీయారణ్యకం లోను (7-11-2), తైత్తిరీయోప నిషత్తులోను (1-11-2) స్నాతకాను శాసనాధ్యాయంలో ఆచార్యుడు అంతేవాసులకు ఇచ్చిన ఆదేశం సుపరిచితం-

''మాతృదేవో భవ। పితృదేవో భవ।
ఆచార్యదేవో భవ। అతిథిదేవో భవ।''

విద్యార్థులు తల్లి, తండ్రి, ఆచార్యుడు, అతిథిలను దైవంగా భావించి పూజించాలని ఉపదేశం, ఆదేశం.

తల్లి దండ్రులు మన జన్మకు కారణభూతులు గనుక మనకు పూజనీయులు. శిశువును తన గర్భంలో నవమాసాలు మోసి, తర్వాత శ్రమకు ఓర్చి పెంచి పెద్ద చేస్తుంది కనుక తల్లి అవశ్యం ప్రథమస్థానం పొందతగినది. తరువాతి స్థానం తండ్రిది.

విద్యలేని జీవితం వృథా. కనుక విద్యాసముపార్జన కోసం తన గురువు గృహానికి వెళ్ళిన విద్యార్థి మరొక కొత్త జన్మను పొందినట్లే. అందుకే అతడు 'ద్విజుడు' గా వ్యవహరింప బడతాడు. ఈ కారణంవల్ల ఆచార్యుడిది పూజార్హులలో తృతీయస్థానం.

విద్యాసముపార్జనానంతరం, మానవుడి మొదటి కర్తవ్యం ఏ సమాజంలో తాను జన్మించాడో, ఏ సమాజం సహాయసహకారాలవల్ల తన జీవితం జీవించతగినదిగానూ, ఆనంద మయంగానూ అయినదో ఆసమాజానికి సేవచేయటం. అందుకే సమాజానికి ప్రతినిధిగా అతిథిని భావించి సంభావించటం మానవుడి విధిగా నిర్ణీతమైంది.

పైన చర్చించబడిన మనుష్యయజ్ఞం, మనుష్యఋణం అన్న భావనలవల్ల, ఆతిథ్యం అన్నదాని వెనక 'వ్యక్తికి సమాజంపట్లగల కర్తవ్యం' అనే భావన తప్పనిసరిగా ఉన్నట్లు మనం నిస్సంశయంగా నొక్కిచెప్పవచ్చు. అయితే, అలసిన బాటసారికి కాళ్ళు చేతులు కడుగు కొనేటందుకు నీళ్ళు, కూర్చోటానికి ఆసనం, ఆకలి తీర్చటానికి ఆహారం ఇవ్వటం ఇవన్నీ

అప్రధానాంశాలు. తోటి మానవుడికి, అతడి హోదాలవంటివి పరిగణించకుండా, ఈ మాత్రం సహాయం చేయటం మనిషి అన్నవాడి సహజ పవిత్ర కర్తవ్యం. మరి అలాగైతే వేదాదులు ఈ విషయానికి ఎందుకు ఇంత ప్రాముఖ్యం ఇచ్చి, తప్పనిసరి కర్తవ్యంగా నిర్దేశించాలి? పాపం, పుణ్యం అనే ప్రస్తావన ఈ విషయంలో ఎందుకు ఉండాలి? కొన్ని సందర్భాలలో బ్రాహ్మణులు లేదా శ్రోత్రియులే ఆతిథ్యానికి అర్హులని ఎందుకు నిర్దేశించారు? వీటి వెనక ఉన్న రహస్యం ఏమిటి? ఈ విషయాలని పరిశీలిద్దాం.

పశుసహజమైన స్వార్థపరత్వం మానవుడి హృదయంలో సర్వసాధారణంగా ఉంటుంది. మానవుడిని ఈ పశుప్రవృత్తినుండి మానవత్వదశ, ఆ దశనుండి దైవత్వస్థాయికి ఉద్ధరించటానికీ, తద్వారా సమాజం మనుగడకూ అవసరమైన కొన్ని నియమాలను ప్రాచీన మహర్షులు నిర్దేశించారు. అయితే, నియమాలను ఏర్పరచటం, సలహాలను ఇవ్వటం చాలా తేలిక. కాని ప్రజలు తదనుసారంగా ప్రవర్తించేట్లు చేయటం ఎలా? దండనభయం శాశ్వత పరిష్కారం కాదు. కనుక, మానవుడి మనఃప్రవృత్తిని చక్కగా అవగతం చేసుకొన్న ప్రాచీనమహర్షులు, న్యాయశాస్త్రకర్తలు ఇందుకు ఒక విలక్షణమైన మార్గాన్ని ఎన్నుకొన్నారు. ఇందుకు వారు బ్రాహ్మణుణ్ణి సృజించి ధర్మోపదేశం చేయటం, తాను ఉపదేశిస్తున్న ధర్మాలకు ఉదాహరణప్రాయంగా తాను నిత్య జీవితంలో నడుచుకోటం అతని కర్తవ్యాలుగా నిర్దేశించారు.

ప్రాచీనన్యాయశాస్త్రకర్తలు రాజకీయ, సైనిక అధికారాలను క్షత్రియుల హస్తాలలోనూ, ఆర్థిక అధికారాలను వైశ్యుల హస్తాలలోనూ ఉంచారు. బ్రాహ్మణులకు ధనసంగ్రహణం నిషిద్ధం. వారికి ధనార్జన నైపుణ్యం లేదని కాదు. నిత్యజీవితంలో ధర్మశాస్త్రానుగుణంగా తమ ప్రవర్తనని తీర్చిదిద్దుకోటం కోసమూ, సర్వసుఖాలకూ కారణభూతమైన ధనంపట్ల అనాసక్తి పెంపొందించుకోటం కోసమూ, బ్రాహ్మణులు తమకు తాముగానే నిర్ధనజీవితాన్ని ఎన్నుకొన్నారు. స్వాధ్యాయప్రవచనాలు, యజనయాజనాలు, ధర్మోపదేశము వారికి విధించబడిన కర్తవ్యాలు. కనుకనే వారి జీవనం ఇతర వర్ణాల వారి సహాయసహకారాల మీద ఆధారపడి ఉంటుంది.

ఏ వస్తువుపట్ల కోరికపెంచుకోకుండా నిర్ధన జీవనాన్ని గడపవలసిందిగా బ్రాహ్మణులను నిర్దేశించినట్లే బ్రాహ్మణులకు కానుకలు, బహుమతులూ ఇవ్వాలని ఇతర వర్ణాలవారిని నిర్దేశించారు. పాశ్చాత్యులు ప్రతిచోటా స్వీయప్రయోజనాలమీద ఆధారపడిన వర్గపోరాటాలనే

దర్శించారు. అయితే, భారతీయతత్వవేత్తలుమాత్రం పరస్పరసహాయ సహకారాలనే ప్రతిపాదించారు. అంతే కాదు, వాటిని విజయవంతంగా ఆచరణలో సాధించారు కూడా.

స్వార్థత్యాగంలో ఆ గుణాన్ని ప్రేరేపించగల ఒక గొప్ప శక్తి ఉన్నది. ఇందుకు జీసస్ క్రీస్తే ఉదాహరణ మన కళ్ళముందే ఉన్నది. అటువంటి త్యాగం దైవత్వంతో కూడుకొన్న దనటంలో సందేహం లేదు. అయితే, పూర్తిగా తెలిసి తెలిసి, ప్రతినిముషమూ కణశః త్యాగం చెయ్యటం, దారిద్ర్యంతో సతమతమౌతున్న తన కుటుంబసభ్యుల విషాదావస్థను చూస్తూ కూడా, దానినీ జీవితంలో ఒక భాగంగానే భావిస్తూ సమదృష్టితో జీవితం గడపటం అనేది ఒక మహోన్నతమైన తపస్సే అవుతుంది. బ్రాహ్మణుడు చతుర్వర్ణాల్లోను అత్యున్నతస్థానాన్ని పొందటానికి ఇదే కారణం. అతడి ఆధిక్యానికి, ప్రాముఖ్యానికి కూడా ఇదే కారణం. అందుకే పాశ్చాత్యులు కూడా బ్రాహ్మణుల పాదాలకు తలవంచి నమస్కరించేవారు. ఈనాటివలె వార్తవ్యవస్థ లేనప్పటికీ, చతుర్వర్ణ పద్ధతి వేలసంవత్సరాలుగా జీవంతమై ఉందంటే ఈ పద్ధతిని ప్రజలు హృదయ పూర్వకంగా అంగీకరించారనే మనం తప్పనిసరిగా నిర్ధారించవలసి ఉంటుంది.

'బ్రాహ్మణుడు అతిథి సత్కారార్హుడు' అన్నప్పుడు బ్రాహ్మణుడంటే తన ప్రవర్తనవల్ల బ్రాహ్మణుడైనవాడనేగాని జన్మతః బ్రాహ్మణుడైనవాడని కాదు. అంటే, సమాజానికి, ధర్మానికి తన జీవితాన్నే అంకితం చేసిన శ్రోత్రియుడైన బ్రాహ్మణుడు మాత్రమే సత్కారార్హుడని అర్థం. అనేక సమాజాల ఉన్నతి, అవనతులచరిత్రను పరిశీలిస్తే మనకు ఒక విషయం అవగత మౌతుంది. ఉత్సాహం, క్రమశిక్షణ, అంకితభావాలతో కొద్దిమంది వ్యక్తులైనా సమాజశ్రేయస్సు కొరకు పాటుపడితే ఆ సమాజం అత్యున్నతస్థానాన్ని పొందగలుగుతుంది. అలా పాటుపడిన వ్యక్తులను గౌరవించటం ఆ సమాజం ధర్మం. అదేవిధంగా 'శ్రోత్రియుడికి అతిథి సత్కారాలు చేయటం' అనే భావన ఒక ధార్మిక క్రియగా గౌరవించబడింది. ఇటువంటి గౌరవమే అసమానమైన ఈ సంప్రదాయానికి బలాన్నిచ్చింది



వేదోऽధ్యేయో జ్ఞేయశ్చ

డాక్టర్ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణఘనపాఠీ
విజయవాడ

సృష్ట్యాదిలో పరమేశ్వరునుండి నిశ్వాసతుల్యమై ఆవిర్భవించిన విజ్ఞానరాశి వేద వాఙ్మయము. వాల్మీకి వ్యాసాది మహర్షులు రామాయణ భారత భాగవతాది గ్రంథరచన చేసినట్లు మనము తెలుసుకొనుచున్నాము. అట్లే మహాకవి కాళిదాసు రఘువంశాది మహాకావ్యములను రచించుటచే ఈ గ్రంథములకు వీరందరు కర్తలుగా లోకములో ప్రసిద్ధిగాంచిరి. కనుకనే ఈ గ్రంథములు పౌరుషేయములు. అట్లు వేదములకు రచయిత లేకపోవుటచే వేదములు అపౌరుషేయములని చెప్పబడుచున్నవి. ఈశ్వరునుండి ఆవిర్భవించినవి కనుక ఈశ్వరుడే కర్త అను వాదము కూడ సరికాదు. వాల్మీకి వ్యాస కాళిదాసాది మహాకవులకు గ్రంథరచనలో ఒకరిప్రేరణ, సంకల్పము, ప్రయత్నము, ఆలోచన ఉన్నట్లు వేదముల ఆవిర్భావ విషయములో అట్టి ప్రయత్నములేమియు లేవు. తనునుండి ఆవిర్భవించిన వేదములను పరమేశ్వరుడు తన సృష్టిలో ప్రథముడయిన బ్రహ్మకు ఉపదేశించెను. తరువాత మహర్షులు తమ దివ్య తపఃప్రభావము చేత బ్రహ్మ సాక్షాత్కారాన్ని పొంది ఆయన అనుగ్రహంతో వేదములను తమ అన్తరాత్మలో భాసింపచేసుకున్నట్లు శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది. మహర్షులు వారి శిష్యులకు బోధించగా నాటినుండి నేటివరకు గురుశిష్యపరంపరతో వేదములు సంరక్షింపబడుచున్నవి. ''స్వాధ్యాయోऽధ్యేయో జ్ఞేయశ్చ'' అను శ్రుతి అధ్యయనమును విధించినట్లు తదర్థజ్ఞానమును కూడ విధించినది. అంటే వేదములను పాఠమాత్రముగ కంఠస్థము చేయుటేకాక వేదార్థవిజ్ఞానాన్ని కూడ తప్పక సంపాదించవలెనని శ్రుతిహృదయము. బాగా ఆలోచిస్తే వేదశబ్దానికి ఉన్న అర్థాలు నాలుగు జ్ఞానపరంగానే కనపడుచున్నాయి.

1) 'విద' ధాతువునకు 'విచారము' అని ఒక అర్థము ఉంది. బ్రహ్మప్రాప్తి కొరకు వేదములు విచారమును చేయు చున్నవి అనే అర్థము ''ఋగాద యో వేదాః బ్రహ్మ ప్రాప్త్యర్థం విచారం కుర్వన్తీతి వేదాఖ్యానమాపుః'' అను నిర్వచనము వలన తెలియుచున్నది.

2) 'విద' ధాతువునకు 'సత్తా' అని ఒక అర్థమున్నది. ''సద్భావం సాధయన్తీతి వేదాః'' అను నిర్వచన ప్రకారము బ్రహ్మాస్తిత్వమును సాధించునవి కనుక వేదములు అని అర్థలాభము కలిగినది.

3) 'విద' ధాతువునకు 'జ్ఞానము' అని ఒక అర్థము కలదు. ''వేదనసాధనభూతాః వేదాః'' అను వ్యుత్పత్తిని బట్టి బ్రహ్మజ్ఞానమునకు సాధనములు వేదములు అనే అర్థము లభించినది.

4) 'విద' ధాతువునకు 'లాభము' అని ఒక అర్థమున్నది.

''బ్రహ్మణ ఆత్మతయా లాభహేతవః ఇతి వేదాః'' అను నిర్వచన ప్రకారము జీవునకు బ్రహ్మాత్మలాభమును అనుగ్రహించేవి కనుక వేదములు. ఇట్లు నాలుగు అర్థములు జ్ఞానపరములే. అట్లైనచో అధియజ్ఞాధిదైవతాధిభౌతిక మున్నగు భేదములతో దివ్య విజ్ఞాన బోధకములు వేదములు అనుచూ ప్రామాణికులగు విద్వాంసులు నిరూపించుచుండగా కేవల అధ్యాత్మపరముగానే వేదస్వరూపమును నిరూపించుట అసమంజసము అను ప్రశ్నకు సమాధానమును నీలకంఠాచార్యులవారు ఇట్లు చెప్పిరి -

మంత్రహ్రదాత్కథాకూల్యా విద్యాకేదారమాగతా ।
మోక్షస్య చ ప్రసూర్మధ్యే పీయతే కర్మపాన్థైః ॥

అగాధమయిన జలరాశినుండి బయలుదేరిన పిల్లకాలువలు సుక్షేత్రమందు సస్యోత్పత్తి కొరకైననూ మార్గమధ్యంలో ప్రాణుల దాహనివృత్తి కొరకు కూడా ఉపయోగపడినట్లు మంత్రరూపమయిన జలరాశినుండి బయలుదేరిన కథారూపమయిన పంట కాలువలు విద్యారూపమయిన సుక్షేత్రమును పొంది మోక్షమును ఫలింప చేయును. ఈ మధ్యలో కర్మఠుల కర్మానుష్ఠానములకు ఆమంత్రములు ఉపయోగపడుచుండును. పర్యవసానములో వేదములు అవాంతరతాత్పర్యముతో అధియజ్ఞాది పరములైననూ మహాతాత్పర్యముతో అధ్యాత్మపరమని చెప్పుటలో అసమంజసమేమియును లేదు.

''యజేత స్వర్గకామః''- ఇట్టి యాగవిధానములననుసరించి చేయు యజ్ఞానుష్ఠానము వేదార్థ విజ్ఞానము లేనిదే సంభవించదు. వేదార్థనిర్ణయము కొరకే మహర్షులు షడంగములను, పూర్వోత్తరమీమాంసాశాస్త్రములను రచించిరి. ఇట్టి వేదశాస్త్రసంబంధమును దిఙ్మాత్రముగ ఇచట నిరూపించుచున్నాను.

''యో హ వా అవిదితార్షేయ ఛందో దైవత బ్రాహ్మణేన మంత్రేణ యాజయతి స్థాణుం వర్ఛతి గర్తే వాపద్యతి ప్రవామీయతే పాపీయాన్ భవతి''- శ్రౌత సూత్రం. ఏమంత్రములకు ఋషి, ఛందస్సు, దేవత, బ్రాహ్మణములు తెలియవో ఆ మంత్రములతో యజ్ఞానుష్ఠానము చేయించినచో మహాదోషము సంభవించును. నిర్దుష్టానుష్ఠానము కొరకు ఛందో నిరుక్త శ్రౌతసూత్రాది అంగశాస్త్రార్థ విజ్ఞానమును సంపాదించవలెను.

''వేదా హి యజ్ఞార్థ మభిప్రవృత్తాః కాలానుపూర్వ్యా విహితాశ్చ యజ్ఞాః ।
తస్మాదిదం కాలవిధాన శాస్త్రం యో జ్యోతిషం వేద స వేద యజ్ఞాన్ ॥''

- వేదాంగ జ్యోతిషం.

తిథి నక్షత్రాది కాలవిజ్ఞానము లేనిచో యజ్ఞానుష్ఠానము సాధ్యము కాదు. అందులకై జ్యోతిశ్శాస్త్రవిజ్ఞానము అవసరము. అట్లే

''ఆహితాగ్ని రప శబ్దం ప్రయుంజానః ప్రాయశ్చిత్తీయాం సారస్వతీ
మిష్టిం నిర్వపేత్'' ప్రాయశ్చిత్తీయామాభూమేత్య ధ్యేయం వ్యాకరణం॥

అనుచూ పతంజలి మహర్షి ఆహితాగ్ని యజ్ఞానుష్ఠాన కాలమందు అపశబ్దమును ఉచ్ఛరించరాదు, ఉచ్ఛరించినచో ప్రాయశ్చిత్తముగ సారస్వతేష్టి చేయవలెను అని చెప్పిరి. సుశబ్ద పరిజ్ఞానార్థము వ్యాకరణ శాస్త్రాధ్యయనము అవసరము. అట్లే వాక్యార్థవిచారణ ద్వారా ధర్మబ్రహ్మస్వరూపనిర్ణయము కొరకు పూర్వోత్తర మీమాంసాశాస్త్రాధ్యయనము అత్యవసరమై యున్నది.

వేదార్థ విజ్ఞానములేనిచో ''యజేత'' మున్నగు క్రతు విధానములు సిద్ధించవుగదా? ఇట్టి స్థితిలో ''జ్ఞేయశ్చ'' అని వేరుగా జ్ఞానవిధానము వ్యర్థము కదా? అనుప్రశ్నకు సమాధానము తైత్తిరీయ సంహితోపోద్ఘాత భాష్యములో శ్రీ సాయణాచార్యులు జ్ఞానమునకు స్వతంత్రఫలము

ఉన్నదని చెప్పిరి. ఈ రహస్యమును బోధించుటకే శ్రుతి పలుచోట్ల ''యజతే'' అని చెప్పి వెంటనే ''వేద'' అనికూడ చెప్పుచున్నది.

అట్లైనచో అనుష్ఠానమునకు జ్ఞానమునకు సమాన ఫలము లభించునా? అను ప్రశ్నకు సమాధానము భాష్యకారులు ఇట్లు చెప్పిరి- అనుష్ఠానములో తరతమభావములున్నవి. ''యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి'' అనిఛాందోగ్యశ్రుతి చెప్పినట్లు పదపదార్థజ్ఞాన ఉపాసనా శ్రద్ధాదిగుణసంపన్నుడు చేసిన కర్మ విశిష్ట ఫలప్రదమగును. అట్టివానికి లభించు పుణ్యలోకములు వేరు. పైన చెప్పిన గుణసంపత్తి లేనివాని కర్మానుష్ఠానము విశిష్ట ఫలప్రదము కాదు. వేదార్థ విజ్ఞాన సంపన్నులలో కూడ వారి వారి విజ్ఞానము ననుసరించి పుణ్యఫలము లభించును. ఒక వేదార్థ విద్వాంసుడు పదపదార్థజ్ఞాని అయితే మరొక వేదార్థపండితుడు షడంగ తత్త్వవేత్త. మరొక వేదార్థ తత్త్వ జ్ఞాని పూర్వోత్తర మీమాంసా శాస్త్ర తత్త్వజ్ఞుడై అధ్యాత్మాధిదైవతాది దృష్టితో తత్తన్మంత్రాధిదేవతా సాక్షాత్కారమును పొందిన ఉత్తమజ్ఞాని. ఈ విషయములో ఒక వేదార్థ రహస్యమును తెలుసుకొందాము.

ఒకప్పుడు నృమేధుడు పరుచ్ఛేపుడు అనేమహర్షులకు మంత్రసామర్థ్యవిషయంలో వివాదమేర్పడినది. మన ఇద్దరిలో ఎవరు సామిధేనీ మంత్ర విజ్ఞానంలో నిష్ణాతులు? అనే ప్రశ్న కలిగింది. వారుభయులు ఇలా ఒక నిర్ణయానికి వచ్చారు. ఎవరు సామిధేనీమంత్రోచ్చారణ చేస్తూ తడికట్టెలో అగ్నిపుట్టిస్తారో వారు గొప్పవారు అని. మొదట్లో నృమేధుడు సామిధేనీ మంత్రాన్ని ఉచ్చరించాడు కాని, తడికట్టెలో అగ్ని పుట్టలేదు. ధూమం మాత్రం పుట్టింది. తరువాత పరుచ్ఛేపుడు మంత్రోచ్చారణ చేస్తే అగ్ని పుట్టింది. అప్పుడు వారిద్దరు ఇట్లు తర్కించుకున్నారు. ''ఓ మహర్షీ! సామిధేనీమంత్రార్థజ్ఞానము మన ఉభయులకు సమానమేగదా? మరి తడికట్టెలో నాకు ధూమమే పుట్టింది. మీకు అగ్నిపుట్టింది. తేడా ఏమిటి?'' అని నృమేధుడు ప్రశ్నించగా పరుచ్ఛేపుడిలా సమాధానం చెప్పాడు- ''మంత్రార్థజ్ఞానం మనిద్దరికి సమానమయినా సామిధేనీ మంత్ర సారమైన తేజస్సును నేను తెలుసుకుని ఉచ్చరించితిని, అగ్ని పుట్టినది. నీకు ఆవిజ్ఞానము లేకపోవుటచేత అగ్ని పుట్టలేదు''. దీన్ని బట్టి చూస్తే మంత్రార్థ తత్త్వజ్ఞానాన్ని గ్రహించేవారిలో తరతమభావాలున్నట్లు స్పష్టమగుచున్నది.



ఇతిహాసపురాణములు - వేదోపబృంహణము

డాక్టర్ చిఱ్ఱావూరి శ్రీరామశర్మ
రాజమండ్రి

ఇతిహాసము - పూర్వమునందు జరిగిన వృత్తము - దానిని వివరించిన గ్రంథములు గూడ ఇతిహాసములే. భారతము ఇతిహాసములలో శ్రేష్ఠము అని భారతములో చెప్పబడినది.

నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా ।
ఆరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యోఽమృతం యథా ॥

హ్రదానాముదధిః శ్రేష్ఠః గౌర్వరిష్ఠా చతుష్పదామ్ ।
యథైతానీతిహాసానాం తథా భారతముచ్యతే ॥

- మహాభారతం - ఆదిపర్వం- అ1 - 64 -66

ఇందలి '' ఇతిహాసానాం'' అను బహువచనముచే ఇతిహాసములు చాల ఉన్నట్లుగా తెలియుచున్నది. శ్రీ నీలకంఠ దీక్షితులు పై శ్లోకవ్యాఖ్యలో '' ఇతిహాసానాం = శివరహస్యాదీనాం'' అనుటచే శివరహస్యము మొదలైన ఇతిహాసములు చాల గలవని అందు మహాభారతము శ్రేష్ఠమని మహత్త్వ పూర్ణమని తెలియుచున్నది.

పురాణము - అనగా 'పురాపి నవం' అని - 'పురాతనమైనది' అని 'దశలక్షణ లక్షిత' మని (శ్రీమద్భాగవతం) పంచలక్షణ లక్షితమైనదని ఈ రీతిగా లక్షణ భేదములాయాదృష్టులతో చెప్పబడినను ప్రాచీన సృష్టినుండి భావిచరిత్రము వరకు గల సర్వ విషయములను తెలుపు విజ్ఞాన భాండాగారము అని తెలియనగును.

బ్రహ్మయజ్ఞ ప్రకరణములో ''యద్బ్రాహ్మణానీతిహాసాన్పురాణాని కల్పాన్ గాథాః'' (తై. ఆ.) అని ఉండుటచే ఇవి వేదసమ్మతములనియు స్పష్టము. పురాణములు 18+ ఉపపురాణములు 18 = 36 పురాణసంఖ్య. ఈ ఇతిహాసపురాణములను రచించినవారు మహర్షులే, వేదమున సంక్షిప్తముగా గల విషయములను విశదపరచుట వీని లక్ష్యము. ఈ విషయమునే విశదపరచుచూ శ్రీ వేదవ్యాస భగవానులు మహాభారతమున

''ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్।
బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రత(హ)రిష్యతి'' ॥ అని చెప్పినారు.

మ. భా- ఆది - అ 1. 67

ఇచ్చట ' ఇతిహాసపురాణ' శబ్దములు స్మృతులకు గూడ ఉపలక్షకములను కొందరి మతము, అనుపపన్నము గాదు. పురాణములను గూడ స్మృతులని వ్యవహరించుట శిష్టసంప్రదాయములో గలదు.

ఇతిహాసపురాణముల ద్వారా వేదము (వేదార్థము)ను సముపబృంహణము చేయవలెననియు, వానినధ్యయనముచేయనివాడు 'అల్పశ్రుతు'డనియు, అట్టివాని వలన వేదపురుషుడు భయమును పొందుననియు- దానికి కారణము - వేదమున గల అర్థమును నిర్వచించుటలో అన్యథాకరించుట జరుగుననియు- కావున వేదార్థమును తెలియగోరువాడు ఇతిహాసపురాణములను చక్కగా అధ్యయనము చేయవలెననియు భావము. దీనినే శ్రీనీలకంఠీయములో ''వేదార్థజిజ్ఞాసునా ఇదమవశ్యమధ్యేతవ్యమిత్యర్థః'' అని చెప్పినారు. దానికుదాహరణముగా - ''యద్ధత్యం మాయినం మృగం తముత్వం మాయయాఽవధీతి'' అను మంత్ర భాగమునకు శ్రీమద్రామాయణములోని మారీచవధ నెరిగినవాడు మాత్రమే పరిపూర్ణముగా అర్థనిర్వచనము చేయగలడనియు ఉదాహరించినారు. ఈ రీతిగా పరిశీలింపగా వేదమున సూక్ష్మముగా ప్రతిపాదింపబడిన ధర్మము స్మృతీతిహాస పురాణములందు వివరింపబడి నిస్సందిగ్ధార్థనిర్ణయమునకు అవకాశము ఏర్పడునను భావము స్పష్టపడుచున్నది.

ఋగ్వేదములో కితవసూక్తమున

అన్యే జాయా పరిమృశన్త్యస్య యస్యాఽగృధద్వేదనే వాజ్యక్షః।
పితా మాతా భ్రాతర ఏనమాహుర్న జానీ మోనయతా బద్ధ మేతమ్॥

అను మంత్రమున ద్యూతకారుని జాయను ఇతరులు పరిమర్శనము చేయగలరను దోషము చెప్పబడినది. దాని ఉదాహరణమే - ద్యూతానంతరము సభలో ద్రౌపదీ వస్త్రాపహరణ రూపమగు అవమానము. ఇట్లే -

'' ఇదం విష్ణు ర్విచక్రమే త్రేధా నిదధే పదమ్ ।''

''త్రీణి పదావిచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః'' అను మంత్రభాగముల యొక్క వివరణమును వామనావతార చరితము చెప్పుచున్నది. ఈ వామనావతారచరితము పురాణములలో చెప్పబడనిచో పై మంత్రముల అర్థతత్త్వము అస్పష్టముగానే తెలియవలసి యుండును.

అట్లే 'శమీగర్భ' శబ్దము యొక్క అర్థవిషయమున గూడ-

''యో అశ్వత్థ శ్శమీగర్భః'' అను మంత్రములో శమీగర్భశబ్దము రావిచెట్టును విశేషించును. భారతములో దీని గాథ వివరముగా గలదు. అచ్చట శమీగర్భశబ్దమును 'జమ్మిచెట్టు మధ్య భాగము' నుగా అర్థముచేసికొని చాలమంది పండితులు కాళిదాసు యొక్క అభిజ్ఞాన శాకున్తలములోని

''అగ్నిగర్భాం శమీమివ'' అను శ్లోకభాగమును వ్యాఖ్యానించుటలో పొరపాట్లకు లోనై అపవ్యాఖ్యానముల నందించినారు.

శ్రుతిలో భిన్న భిన్న స్థలములలో ''అగ్నిర్దే వేభ్యో నిలాయత - సోపః ప్రావిశత్'' అగ్ని దేవతలకు భయపడి జలములలో దాగెను. ''అగ్ని ర్దేవే భ్యోనిలాయత - స వేణుం ప్రావిశత్ -''వెదురులో దాగెను.

''అగ్నిర్దేవేభ్యోనిలాయత - సక్రుముకం ప్రావిశత్'' - కఱ్ఱ చెక్కునపుడు తెగిపడు కఱ్ఱముక్కలో దాగెను.

''అగ్ని ర్దేవేభ్యో నిలాయత - స వనస్పతీన్ప్రావిశత్'' - వృక్షములలో దాగెను. ''అగ్ని ర్దేవేభ్యోనిలాయత - అశ్వోరూపం కృత్వా - సోశ్వత్థే సంవత్సరమతిష్ఠత్'' అశ్వరూపమున రావిచెట్టులో సంవత్సరకాలము దాగి ఉండెను- ఇత్యాదిగా శ్రుతులు లభ్యమగుచున్నవి కాని శమీగర్భాశ్వత్థములో దాగినట్లు ప్రత్యక్షశ్రుతులలో కనబడుటలేదు. ఆ వివరణము భారతములో గోచరించును. అగ్నిదేవతలనుండి పారిపోయి వారికి దొరకకుండగా స్థానములను మార్చి మార్చి- చివరకు శమీగర్భాశ్వత్థములో దేవతలకు లభించినాడు గావున శమీగర్భాశ్వత్థము నుండి

అరణులను గ్రహించి వాటినుండి అగ్నిమంథనము చేయవలెను. కావున 'శమీగర్భ' శబ్దమునకు జమ్మిచెట్టుపైన మొలచిన రావిచెట్టు అని అర్థము. ఈ మహాభారతమున ఈగాథ అనుస్యూతముగా లభించును. ఇట్లే వరాహావతారచరితము. ఆధానమను కర్మయందు 'వరాహవిహతము' అను సంభారమును గూర్చి వివరించు బ్రాహ్మణమున గలదు.

'' ఆపో వా ఇదమగ్రే సలిలమాసీత్ - తేన ప్రజాపతి రశ్రామ్యత్ - కథమిదగ్గ్ స్యాదితి- సోపశ్యత్పుష్కరపర్ణం తిష్ఠత్ - సోమన్యత- అస్తి వై తత్- యస్మిన్నిదమధితిష్ఠతీతి - సవరాహోరూపం కృత్వోపన్యమజ్జత్ - స పృథివీమధ ఆర్ఛత్ - తస్యా ఉపహత్యోదమజ్జత్- (తై. బ్రా.1-1-3.) ఇట్లే సంహితాభాగమున- '' ఆపో వా ఇదమగ్రే సలిలమాసీత్తస్మి న్ప్రజాపతిర్వాయుర్భూత్వాऽచరత్స ఇమమపశ్యత్తాం వరాహో భూత్వాऽహరత్తాం విశ్వకర్మా భూత్వావ్యమార్డ్ సా ప్రథత'' తై.సం.7-1-5. అనియు గలదు. వీని వివరణము భాగవతమున, ఇతర పురాణములలోను, వరాహావతారచరితమున గలదు.

ఈ రీతిగనే ధర్మవిషయములందు శ్రుతులలో సూక్ష్మముగా కనబడిన విషయములు సవివరణముగా స్మృతీతిహాసపురాణములందు కన్పట్టును.

''నివీతం మనుష్యాణాం - ప్రాచీనావీతం పితౄణా - ముపవీతం దేవానాం.'' అని శ్రుతిలో చెప్పబడినది. తై.సం.2-5-11 ఇందు మనుష్య కర్మలయందు నివీతముగా యజ్ఞోపవీతము ధరించి చేయవలెనని యున్నది. ఇట్లే ప్రాచీనావీతముగా పితృకర్మలు. ఉపవీతముగా దేవకర్మలు ఆచరింపవలెను. మనుష్యకర్మలనగానేమి? అంటే దానికి సమాధానము స్మృతీతిహాసపురాణములయందు ఆయా ప్రకరణములలో నిరూపింపబడినవి. భోజనస్నానాదులు మనుష్యులకొరకే ఆచరించుచున్నను అవి దైవకర్మలుగా పరిగణింపబడినవి- క్షౌరము - మలమూత్రోత్సర్జనము- అభ్యంగనము - (చివరనీళ్ళు పోసికొనుట మాత్రము ఉపవీతముగా) స్త్రీ సంభోగము -(ఋతుకాలములో గర్భోత్పత్త్యర్థమగు ప్రథమసంభోగము మాత్రము దైవకర్మ ఉపవీతముగా చేయవలెను) బ్రహ్మయజ్ఞములో గాని స్నానాంగతర్పణములో గాని - ఋషితర్పణము - ఋషిసంబంధహోమము - ఈ మొదలుగా కొన్ని పరిగణింపబడినవి. ఈ వివరములు ఇతిహాసపురాణములలోనే వ్యక్తమగునుగాని సాక్షాత్తు శ్రుతులలో గోచరింపవు. ఇట్లే వివాహప్రకరణము - ద్వాదశాహవ్యూఢ ప్రకాశ వివరణమున ''తస్మాదిద మన్యోన్యస్మై దదాతి'' అను విధిగలదు. ''తస్మాల్లోకేపీదంకన్యారూప మపత్యం అన్యః (=అసమాన

గో(త(ప్రవరః) పితా అన్యస్మై (= అసమానగో(త(ప్రవరాయ) జామా(త్రే దదాతి'' అని విద్యారణ్య భాష్యము. అనగా తం(డ్రి కన్యను ఇతరునకు (= అసమానగో(త(ప్రవరుడగు) అల్లునకు ఇచ్చును. అని అసమానగో(త(ప్రవర విజ్ఞానము స్కాందమత్స్యాది పురాణములలో - మరియు ఆపస్తంబ కల్పసూ(త్రాదులలో గలదు, కావుననే

సగో(త్రం భోజయే(చ్ఛ్రాద్ధే సగో(త్రం యజ్ఞకర్మణి ।
దానం దద్యాత్సగో(త్రాయ కన్యాదానన్తు వర్జయేత్ ॥

అని స్మృతివివరణము. ఇందు సగో(త్రం భోజయే(చ్ఛ్రాద్ధే'' అనునది (శ్రాద్ధానంతరసహపంక్తి భోజనవిషయముగా గుర్తింపవలెను. ఇంత వివరణము (ప్రత్యక్ష (శుతియందు కన్పించుటలేదు. దగ్గర బంధువులలో కన్యాదానము రోగహేతువుగా ఆధునికవిజ్ఞానశా(స్త్రవేత్తలు గూడ చెప్పుచు నిషేధించుచున్నారు. ''పితృతస్సప్తమీం కన్యాం - మాతృతస్సప్తమీం తథా' ''పంచమోన తు పంచమీమ్'' ఇత్యాదినిషేధములు గూడ పై వాక్యవివరణములే.

ఉపనయనమున శిఖలను గూర్చి -

'య(త బాణాస్సంపతన్తి కుమారా ఇవ' తై.సం. 4-6-4. ఇత్యాదిమలింగముల నను సరించి శిఖాధారణము (శుతిసమ్మతమని శ్రీకుమారిలభట్టపాదులును వివరించియున్నారు.

'విశిఖో ఽనుపవీతీ చ యత్కరోతి న తత్కృతమ్' అని స్మృతి వివరించుచున్నది. శిఖలేకుండ - యజ్ఞోపవీతము లేకుండ - చేసిన కర్మలు ఫలించవని భావము.

దీక్షావిషయమున-

(1) ద్వాదశరా(త్రీర్దీక్షితస్స్యాత్ - ద్వాదశమాసాస్సంవత్సరః - సంవత్సరో విరాట్ - విరాజమాప్నోతి.

(2) (త్రయోదశరా(త్రీర్దీక్షితః స్యాత్ - (త్రయోదశమాసాస్సంవత్సరః సంవత్సరో విరాట్ - విరాజమాప్నోతి. తై.సం.5.6.7

అనుచోట (శుతిలో ద్వాదశమాస సంవత్సరము, (త్రయోదశమాస సంవత్సరము పేర్కొనబడినవి. అట్లే-

(1) త్రిగ్ంశతగ్ం రాత్రీర్దీక్షితస్స్యాత్ - త్రిగ్ంశదక్షరా విరాడ్విరాజమాప్నోతి.

(2) మాసం దీక్షితస్స్యాత్ - యోమాస స్స సంవత్సరః సంవత్సరో విరాట్ - విరాజమాప్నోతి,'' ఇందు ముప్పది రాత్రులు - మాసము - విడివిడిగా పేర్కొనబడినవి.

ఇచట విద్యారణ్యభాష్యము - ''అధికమాసేనసహ త్రయోదశమాసాః'' సావనమాసస్య త్రింశద్రాత్ర నియమేపి చాన్ద్రమాసస్య తన్ని యమాభావాత్ తద పేక్షయా పృథఙ్మాసోపన్యాసః'' అని వివరింపబడినది. సావనమానములో అధికమాసములుండవు. చాన్ద్రమానములో అధికమాసములుండును. అట్లే సావనమానములో ముప్పది రాత్రులు (=రోజులు) మాసము. - చాన్ద్రమానములో ఆ నియమము లేదు - శుక్ల పాడ్యమినుండి అమావాస్యవరకు మాత్రమే పరిగణింపవలెను. అందుతిథులవృద్ధిక్షయములచే దివస సంఖ్య నియతముగా ఉండదు. చాంద్రమానములో రెండున్నర సంవత్సరములకొక అధికమాసము వచ్చును. ఈ వివరణమంతయు బృహన్నారదీయపురాణాదులలో వివరింపబడిన జ్యోతిర్విషయములలో గలవు. ఈ రెండుపక్షముల వివరణములు జ్యోతిశ్శాస్త్రము ద్వారా గ్రహింపవలసినదే. ఆపురాణగత విషయములనే సంకలనముచేసి జ్యోతిశ్శాస్త్రగ్రంథములు ఆయా గ్రంథకర్తల విజ్ఞానములతో కలిపి రచింపబడినవి. పై మాసములు రెండు శ్రుతి సమ్మతములే అని - అందు ఏ యేమాసము ఏ యే కర్మలయందు గ్రహింపవలెనో గూడ జ్యోతిశ్శాస్త్రజ్ఞులు, ధర్మశాస్త్రజ్ఞులు శ్రుతిసమ్మతముగ నిర్వచించుచున్నారు.

ఒక విశిష్టమైన ఉదాహరణమును గమనించెదము. యజ్ఞములో '' ఆశ్రావయ'' అను నాలుగు వర్ణముల మంత్రముగలదు. ఇది ఒక ప్రేష, దీనిని 'బ్రహ్మ' అను ఋత్విజుడు అధ్వర్యుని సంబోధించి ఒకమారు- అధ్వర్యుడు ఆగ్నీధ్రుని గూర్చి చాలమారులు ప్రయోగింపవలసి ఉన్నది. ఇందు మొదటి వర్ణమునకు కల్ప సూత్రకర్తలు, వ్యాకరణ శాస్త్రకర్తలు గూడ ప్లుతమును విధించిరి. వ్యాకరణశాస్త్రము విశేషముగా అధ్వర్యుడుచేయు ఆగ్నీధ్రసంప్రేషణములో రెండవవర్ణమునకు గూడ ప్లుతము చెప్పవలెనని విధించినది. కల్పసూత్రములలో ఎక్కడా ఈ విధి కనిపించదు. ఈ విధిని చెప్పు సూత్రము పాణినీయములో ''అగ్నీత్ప్రేషణే పరస్య చ'' అని అంటే ఇతిహాసపురాణములేగాక వ్యాకరణాద్యంగములు గూడ - లేక శాస్త్రములు గూడ వేదము యొక్క- అర్థ- ప్రయోగములను నిరూపించుచున్నవి. ఈ వ్యాకరణమును మీమాంసకులు స్మృతిగా స్వీకరించియున్నారు. కావుననే ఇతహాసపురాణ శబ్దములు స్మృతులకు గూడ ఉపలక్షణమను పక్షము గూడ ఉపపన్నమగునని మొదట్లో సూచింపవలసివచ్చినది.

ఈ విధముగా పరిశీలించినచో అనంతములగు వేదములలో గల ధర్మాధర్మాది విషయములన్నింటిని - కలియుగములోని మానవులు గ్రహింపసమర్థులుగారని యెంచి ఋషీశ్వరులు - స్మృతిపురాణేతిహాసముల ద్వారా కరుణాబుద్ధితో తెలియపరచి యున్నారు. కావున శ్రుతి వాక్యములందు సంక్షిప్తముగా నున్న విషయములు పురాణేతిహాసస్మృతి - శాస్త్ర - అంగములయందు వివరింపబడినవి. కావున ఈ వివరణముల సహకారముతో శ్రుత్యర్థసముపబృంహణము చేసికొనవలెనని శ్రీమన్మహాభారతములో శ్రీవేదవ్యాసులు న్నిర్ణయించి చక్కని ఉపదేశము చేసినారు. అంతేగాక - 'సత్యం వద' 'ధర్మం చర' ఇత్యాది వాక్యములు ప్రభుసమ్మితములుగా వేదమున నిరూపించు విషయమునే - పురాణములలో సత్యహరిశ్చంద్రాదుల కథలద్వారా నిరూపించుటచే విషయైక్యము సిద్ధించుచున్నది. దానినే మహాకవులు కాన్తాసమ్మితములుగా తెలియపరచిరని ప్రతాపరుద్రీయములో -

యద్వేదాత్ప్రభుసమ్మితాదధిగతం శబ్దప్రధానాచ్చిరం।
యచ్చార్థ ప్రవణా త్పురాణవచసా దిష్టం సుహృత్సమ్మితాత్॥

కాన్తాసమ్మితయా యయా సరసతా మాపాద్యకావ్యశ్రియా ।
కర్త వ్యే కుతుకీ బుధో విరచితస్తస్యై స్పృహాం కుర్మ హే॥


అని చెప్పి కావ్యములకు గూడ శ్రుత్యర్థప్రతిపాదకత్వమును స్పష్టము చేసినారు.

కావున శ్రుతులలో చెప్పు అర్థమునే పురాణములు వివరించుచున్న వనునది నిశ్చితము. అనగా ఇతిహాసపురాణాద్యార్ష వాఙ్మయమంతయు వేదవ్యాఖ్యానభూతము అయినది. కావుననే భారతమ్ పంచమో వేదః। అను వచనము పుట్టినది. ఇచ్చట ''భారత'' శబ్దము గూడ సర్వపురాణేతిహాసములకు ఉపలక్షణమని గ్రహింపనగును.

ఇంకను ఇట్టి విషయములు చాల ఉన్నను - గ్రంథవిస్తరభీతితో ముగించుచున్నాను. ఈ విధానము సంప్రదాయసిద్ధమైనది. అట్టి సనాతన సంప్రదాయమార్గముననుసరించి స్మృతీతిహాసపురాణముల ద్వారా వేదార్థమును సముపబృంహణము చేసి సన్న్యాయాగతార్థమునే వేదార్థముగా గ్రహింతురుగాక! తద్వ్యతిరేకమార్గమునాశ్రయించి విపరీతార్థములను గ్రహింపకుందురు గాక!! అట్టి విపరీతార్థవాదుల వ్యాఖ్యానములను స్వీకరించి - అసంగతములని భావించి వేదమునకప్రామాణ్యము నంటగట్టకుందురు గాక!! స్వస్తి.



संस्कृतविभागः



वेदोऽखिलो धर्ममूलम्

प्रो. एन्.एस्. रामानुजताताचार्यः

बेङ्गलूरु

इदं वाक्यं मनुस्मृतौ पठ्यते। तत्रत्यश्लोकस्य प्रथमः पादोऽयम्।

वेदोऽखिलो धर्ममूलं स्मृतिशीले च तद्विदाम्।
आचारश्चैव साधूनामात्मनस्तुष्टिरेव च ॥ (मनु. 2-6)

इति पूर्णः श्लोकः। अस्यायमर्थः - वेद इति जातावेकवचनम्। धर्ममूलं धर्मस्य प्रमाणं धर्मविषयकप्रमितिजनकम्। न केवलं विध्यात्मक एव वेदो धर्मस्य प्रमाणम्, किं तु मन्त्रनामधेयनिषेधार्थवादात्मकोऽपीत्याशयेन अखिल इत्युक्तम्। अथ यत्र प्रत्यक्षो वेदो नोपलभ्यते तत्र धर्मः कथं प्रमातव्य इति शङ्कायामुक्तं - स्मृतिशीले च तद्विदामिति। तद्विदां वेदविदां वेदार्थज्ञानामिति यावत्। स्मृतिः धर्मशास्त्रेतिहासपुराणानि शीलं च धर्मस्य मूलम्। संभावनीयताहेतुः आत्मगुणसंपत् शीलम्। तदुक्तं महाभारते -

तत्तु कर्म तथा कुर्यात् येन श्लाघ्येत संसदि।
शीलं समासेनैतत्ते कथितं कुरुनन्दन॥ (शान्तिपर्व. 124-68)

एवं वेदविदामाचारश्च धर्ममूलम्। आचारो नाम धर्माधिकार निमित्तशौचाचमनादि लक्षणक्रियाविशेषः। साधूनां परमधार्मिकाणाम् आत्मनस्तुष्टिः मनसो रुचिः। सा च धर्ममूलम्। प्रमाणान्तरागोचरत्वेन धर्मं प्रति संशयितेष्वर्थेषु साधूनां धर्मत्वेन यो मनसे रोचते स धर्म इत्यर्थः। अत्र च दुष्यन्तस्य शकुन्तलायां मनः प्रवृत्तिरुदाहरणम्। आह च महाकविः -

"सतां हि संदेहपदेषु वस्तुषु
प्रमाणमन्तःकरणप्रवृत्तयः"

इति।

यत्र च धर्मस्य प्रमाणभूतो वेदो नोपलभ्यतेऽस्मदादिभिः, तत्र स वेदभागः स्मृतिकारैर्मन्वादिभिरुपलब्ध इत्यनुमीयते । तदाहापस्तम्बः - "तेषामुत्सन्नाः पाठाः प्रयोगादनुमीयन्ते" इति । तथा च प्रत्यक्षो वेदः मन्वादीनां धर्मप्रमाणम् । अन्येषां तु वेदाः स्मृत्यादिकं च प्रमाणमित्युक्तं भवति। तदेतन्मनूक्तं याज्ञवल्क्यादिभिः सर्वैः महर्षिभिरन्वमोदि। तथा हि याज्ञवल्क्यः -

श्रुतिः स्मृतिः सदाचारः स्वस्य च प्रियमात्मनः ।
सम्यक्संकल्पजः कामः धर्ममूलमिदं स्मृतम् ॥

इति। सम्यक्संकल्पजः कामः शास्त्राविरुद्धः, यथा स्वर्गकामेन मया ज्योतिष्टोमयागः कर्तव्यः इत्यादिरूपः। आह च व्यासः -

धर्ममूलं वेदमाहुः ग्रन्थराशिमकृत्रिमम् ।
तद्विदां स्मृतिशीले च साध्वाचारं मनःप्रियम् ॥

इति। हारीतः -

वेदाः प्रमाणं स्मृतयः प्रमाणं
धर्मार्थयुक्तं वचनं प्रमाणम् ।
यस्य प्रमाणं न भवेत् प्रमाणं
कस्तस्य कुर्याद्वचनं प्रमाणम् ॥

इति। आपस्तम्बः -

"धर्मज्ञसमयः प्रमाणं वेदाश्च"

इति। गौतमः -

"वेदो धर्ममूलम् । तद्विदां च स्मृतिशीले"

इति। तस्मात् नित्यनिर्दोषवेदप्रमाणकः धर्म इति सिद्धम्।

अत्र विषयत्रयं प्राधान्येन सर्वैरवगन्तव्यं भवति । अखिलस्य विधिमन्त्रनामधेयनिषेधार्थवादात्मना पञ्चविधस्य वेदस्य कथं धर्मप्रमापकत्वम् ? धर्मस्य लक्षणं किम् ? धर्मानुष्ठानस्य किं फलम् ? इति । एतद्विषयत्रयमपि समासेन निरूप्यते संप्रति ।

विधेः धर्मे प्रामाण्यम्

तत्र विधिः प्रयोजनवदर्थात्मक धर्मविधानेनार्थवान् भवति । स च प्रमाणान्तरेणाज्ञातमर्थं विधत्ते । यथा ''अग्निहोत्रं जुहुयात् स्वर्गकामः'' इति विधिः प्रमाणान्तरेणानवगतं स्वर्गाख्यप्रयोजनवन्तं होमं विधत्ते अग्निहोत्रहोमेन स्वर्गं भावयेत् इति । यत्र तु कर्म प्रकारान्तरेण प्राप्तं तत्र तदुद्देशेन गुणमात्रं विधत्ते । यथा दध्ना जुहुयात् इत्यत्र होमस्य अग्निहोत्रं जुहुयात् इत्यनेन प्राप्तत्वात् होमोद्देशेन दधिमात्रविधानं - दध्ना होमं भावयेत् इति । यत्र तु कर्म गुणश्चेत्युभयमप्राप्तं तत्र गुणविशिष्टं कर्म विधत्ते । यथा - सोमेन यजेतेत्यत्र सोमलतारूपगुणयागयोः उभयोरप्राप्तत्वात् सोमविशिष्टयागविधानं सोमवता योगेनेष्टं भावयेत् इति ।

स चायं विधिश्चतुर्विधः उत्पत्तिविधिः विनियोगविधिः प्रयोगविधिः अधिकारविधिश्चेति । तत्र कर्मस्वरूपमात्रबोधको विधिः उत्पत्तिविधिः यथा अग्निहोत्रं जुहोतीति ।

अङ्गप्रधानसंबन्धबोधको विधिः विनियोगविधिः यथा दध्ना जुहोतीति । स हि तृतीयाप्रतिपन्नाङ्गभावस्य दध्नः होमसंबन्धं विधत्ते दध्ना होमं भावयेत् इति ।

प्रयोगप्राशुभावबोधको विधिः प्रयोगविधिः स चाङ्गवाक्यैकवाक्यतामापन्नः प्रधानविधिरेव । स हि साङ्गं प्रधानमनुष्ठापयन् विलम्बे प्रमाणाभावात् अविलम्बापरपर्यायं प्रयोगप्राशुभावं विधत्ते ।

न च विलम्बवत् अविलम्बेऽपि प्रमाणाभावात् कथं प्राशुभाव इति वाच्यम् । विलम्बेन हि अङ्गप्रधानयोः अनुष्ठाने अङ्गप्रधानविध्येकवाक्यतावगततत्साहित्यानुपपत्तिप्रसङ्गात् । न हि विलम्बेन क्रियमाणयोः पदार्थयोः सह कृतमिति साहित्यं व्यवहरन्ति ।

फलस्वाम्यबोधको विधिः अधिकारविधिः । फलस्वाम्यं च कर्मजन्यफलभोक्तृत्वम् । स च यजेत स्वर्गकाम इत्येवंरूपः । अनेन हि स्वर्गमुद्दिश्य यागं विदधता स्वर्गकामस्य यागजन्यस्वर्गभोक्तृत्वं प्रतिपाद्यते । ''यस्याहिताग्नेरग्निर्गृहान दहेत् सोऽग्नये क्षामवते पुरोडाशमष्टाकपालं निर्वपेत्'' इत्यादिभिः गृहदाहादौ निमित्ते कर्म विदधद्भिः निमित्तवतः कर्मजन्यपापक्षयरूपफलस्वाम्यं बोध्यते । तत्राधिकारिविशेषणम् अर्थित्वं सामर्थ्यं च ।

एतदुभयवत एव फलस्वाम्यम् । यद्यपि प्रयोजनमुद्दिश्य विधीयमानोऽर्थ एव धर्मः । तत्र च अग्निहोत्रं जुहुयात् स्वर्गकाम इत्यादिवाक्यमेव साक्षात् प्रमाणम् । तथापि विनियोगविध्यादीनां परम्परया प्रयोजनवदर्थ पर्यवसान् धर्मे प्रामाण्यमवसेयम् । तथा हि वेदबोधितेष्टसाधनताकोऽर्थो हि धर्मः । अग्निहोत्रं जुहुयात् इत्युत्पत्तिविधौ लिङा होमस्य इष्टसाधनत्वं बोध्यत इति इष्टसाधनताकार्थप्रमापकत्वात् तस्य विधेः धर्मे प्रमाणता । दध्यङ्गकस्यैव होमस्येष्टसाधनत्वात् होमद्वारा दध्नोऽपीष्टसाधनत्वात् विनियोगविधेः धर्मप्रमाणता । अविलम्बविशिष्टाङ्गप्रधानयोरेवेष्टसाधनत्वात् इष्टसाधनत्वोपयोग्यविलम्बबोधकतया प्रयोगविधेः धर्मप्रमाणता । सामर्थ्यशक्तिविशिष्टकर्तृककर्मण एवेष्टसाधनत्वात् इष्टसाधनत्वोपयोगिसामर्थ्यफलस्वाम्यबोधकतया अधिकारविधेः धर्मे प्रमाणतेत्यवधेयम् ।

मन्त्राणां धर्मे प्रामाण्यम्

मन्त्राणां च प्रयोगसमवेतार्थस्मारकतयार्थवत्त्वम् । प्रयोगोऽनुष्ठानं तत्समवेतः तत्संबद्धो योऽर्थः तत्स्मारकत्वेनेत्यर्थः । कर्मणां स्मरणपूर्वकम् अनुष्ठानस्यैव विहितत्वात् तादृशस्मरणहेतवः मन्त्राः भवन्ति । एवं चानुष्ठीयमानधर्मस्मरणहेतुतया मन्त्राणां धर्मे प्रामाण्यमित्युक्तं भवति ।

नामधेयानां धर्मे प्रामाण्यम्

नामधेयानां विधेयार्थपरिच्छेदकतया अर्थवत्त्वम् । परिच्छेदः इतरेभ्यो व्यावृत्तिः । उद्भिदा यजेत पशुकाम इत्यत्र उद्भिच्छब्दः यागनामधेयम् । तेन च विधेयार्थपरिच्छेदः क्रियते । अनेन हि वाक्येन पशुरुपफलोद्देशेन यागो विधीयते । यागसामान्यस्याविधेयत्वात् यागविशेष एव विधीयते । तत्र कोऽसो विशेष इत्यपेक्षायाम् उद्भिच्छब्दात् सामानाधिकरण्येन उद्भिन्नाम्नोऽन्वयात् ।

निषेधानां प्रामाण्यम्

न कलञ्जं भक्षयेत् इत्यादि निषेधवाक्यानां निषिध्यमानस्य कलञ्जभक्षणादेः अनिष्टसाधनत्वबोधनेन अधर्मत्वं बोधयतां ततः पुरुषस्य निवृत्तिबोधने तात्पर्यम् । अधर्मान्निवृत्तिरपि धर्मः । तद्बोधकतया धर्मे प्रामाण्यं निषेधवाक्यानाम् ।

अर्थवादानां प्रामाण्यम्

विधिशेषभूतानामर्थवादानां विधेयार्थप्राशस्त्यबोधकतया निषेधशेषभूतानामर्थवादानां निषिध्यमानार्थाप्राशस्त्यबोधकतया च प्रामाण्यम् । एवं च विधिमन्त्रनामधेयनिषेधार्थ-वादात्मकस्य अखिलस्य वेदस्य धर्मे प्रामाण्यं संग्रहेणात्र प्रतिपादितम् ।

धर्मस्य लक्षणम्

"चोदनालक्षणोऽर्थो धर्मः" इति वदन् जैमिनिः वेदप्रतिपाद्यः प्रयोजनवानर्थो धर्म इति धर्मलक्षणमाह । "यतोऽभ्युदयनिःश्रेयससिद्धिः स धर्मः" इति कणादः । अभ्युदयः पुत्रपश्वादिकमैहिकम्, आमुष्मिक स्वर्गश्च । निःश्रेयसं मोक्षः । जैमिनेः यागादिक्रिया धर्मः इति कणादस्य विहित क्रियाजन्यमात्मसमवेतमदृष्टं धर्म इति च मतम् ।

"वाक्कर्मजन्योऽभ्युदयनिःश्रेयसहेतुः अपूर्वाख्य आत्मगुणो धर्मः" इति हरदत्तः ।

मनुस्मृतौ तु (2 - 1)

विद्वद्भिः सेवितः सद्भिर्नित्यमद्वेषरागिभिः ।
हृदयेनाभ्यनुज्ञातो यस्तं धर्मं व्यवस्यत ॥

इत्युक्तम् । विद्वद्भिः वेदार्थविद्भिः रागद्वेषरहितैः सद्भिः धर्मः नित्यं सेवितः धर्मत्वेन नित्यमनुष्ठितः, हृदयेनाभ्यनुज्ञातः इदमेव श्रेय इति स्वारस्ययुक्तेन हृदयेन स्वीकृतः योऽर्थः तं धर्मं व्यवस्यत । हे महर्षयो निश्चिनुत इत्यर्थः ।

विश्वामित्रः -

यमार्याः क्रियमाणं हि शंसन्त्यागमवेदिनः ।
स धर्मो, यं विगर्हन्ते तमधर्मं प्रचक्षते ॥

इत्याह । आपस्तम्बः - (1-10-6-7)

"न धर्माधर्मौ चरत आवं स्व इति । न देवगन्धर्वा न पितर इत्याचक्षतेऽयं धर्मोऽयं धर्म इति । यत्त्वार्याः क्रियमाणं प्रशंसन्ति स धर्मो यद् गर्हन्ते सोऽधर्मः" इति । आवमिति च्छान्दसं रूपम् । आवामित्यर्थः । यदि हि धर्माधर्मौ विग्रहवन्तौ आवां स्व इति ब्रुवाणौ चरेतां यदि वा देवादयः प्रकृष्टज्ञाना ब्रूयुः इमौ धर्माधर्माविति तदा तयोः उपलब्धिः स्यात् । तदभावात् आर्याः यं प्रशंसन्ति स धर्मः, यं निन्दन्ति सोऽधर्म इत्यर्थः । आर्याश्च वेदविदः वेदविहितमेवार्थं धर्म इति ब्रूयुरिति वेदविहितश्रेयः साधनताकोऽर्थो धर्म इत्येव धर्मलक्षणं पर्यवस्यति ।

धर्मानुष्ठानस्य फलम्

तैत्तिरीयोपनिषदि श्रूयते - "धर्म इति धर्मेण सर्वमिदं परिगृहीतं धर्मान्नातिदुश्चरं

तस्माद्धर्मे रमन्ते'' इति। अस्यार्थः - धर्म इति धर्मो नाम नित्यनैमित्तिकादि श्रौतं स्मार्तं च कर्म। तेन धर्मेण सर्वमाध्यात्मिकादिभेदभिन्नमिदं जगत् परिगृहीतं स्थितम्। तस्मात् धर्मात् परं नास्ति। श्रेयोऽर्थिभिः सर्वैः धर्म एव कर्तव्यः। तस्मात् धर्मे रमन्त इति। तत्रैव पुनः श्रूयते -

''धर्मो विश्वस्य जगतः प्रतिष्ठा, लोके धर्मिष्ठं प्रजा उपसर्पन्ति, धर्मेण पापमपनुदति, धर्मे सर्वं प्रतिष्ठितम्, तस्माद्धर्मं परमं वदन्ति''

इति। अयमर्थः - धर्मः पूर्वोक्तः विश्वस्य जगतः प्रतिष्ठा। प्रतितिष्ठत्यनेनेति प्रतिष्ठा। श्रौतस्मार्तकर्मभिः सर्वं जगत् ध्रियत इत्यर्थः। लोके धर्मिष्ठं अतिशयेन धर्मानुष्ठातारं प्रजाः धर्मावाप्त्यर्थमधर्मापाकरणार्थं चोपसर्पन्ति। धर्मेण पापमपनुदति नाशयति। धर्मे सर्वं प्रतिष्ठितम्। इतरथा बाधितं स्यात्। तस्मात् धर्मविदः धर्मं परमं वदन्तीति।

तस्मात् स्वस्य जगतश्च धृतिहेतुत्वात् धर्मोऽवश्यं कर्तव्यः। आह च मनुः - 4-238 - 243)

धर्मं शनैः संचिनुयाद्वल्मीकमिव पुत्तिकाः।
परलोकसहायार्थं सर्वभूतान्यपीडयन्॥

नामुत्र हि सहायार्थं पिता माता च तिष्ठतः।
न पुत्रदारा न ज्ञातिर्धर्मस्तिष्ठति केवलः॥

मृतं शरीरमुत्सृष्टं काष्ठलोष्टसमं क्षितौ।
विमुखा बान्धवा यान्ति धर्मस्तमनुगच्छति॥

तस्माद्धर्मं सहायार्थं नित्यं संचिनुयाच्छनैः।
धर्मेण हि सहायेन तमस्तरति दुस्तरम्॥

धर्मप्रधानं पुरुषं तपसा वीतकल्मषम्।
परलोकं नयत्याशु भास्वन्तं खे शरीरिणम्॥

श्रुतिस्मृत्युदितं कुर्वन्निबद्धः स्वेषु कर्मसु।
धर्ममूलं निषेवेन सदाचारमतन्द्रितः॥

इति।



वेदानां महत्त्वम्

विद्वान् साम्बदीक्षितः
गोकर्ण

श्रीगणेशं नमस्कृत्य गोकर्णक्षेत्रवासिनम् ।
लिख्यते वेदमहिमा श्रीनिवासप्रतुष्टये ॥

वेद इति शब्दश्रवणादेव ज्ञायते तन्महत्त्वम् । ''नाम च धातुजमाह समस्तम्, इत्यभियुक्तोक्तिः । अतः विद् सत्तायां, विद् ज्ञाने, विद्, विचारणे, विद्लृलाभे, एवं चतुर्भ्यो धातुभ्यो वेदशब्दो निष्पन्नः । वेदानां माहात्म्यस्य मर्यादा नास्ति । सर्वप्रमाणमर्यादानां तत्रैव परिसमाप्तेः । लौकिकानामलौकिकानां च सर्वेषां विषयाणां वेदेभ्य एव प्रसिद्धत्वाच्च, विशेषतः पुनरलौकिके एवार्थे वेदानां प्रामाण्यप्रसिद्धिः । अत एवोक्तमभियुक्तैः -

प्रत्यक्षेणानुमित्या वा यस्तूपायो न बुध्यते ।
एनं विदन्ति वेदेन तस्माद्वेदस्य वेदता ॥

सायणाचार्यैः ''इष्टप्राप्त्यनिष्टपरिहारयोः अलौकिकमुपायं यो ग्रन्थो वेदयति, स वेदः (ऐ.ब्रा. भाष्ये)

अयं वेदः अपौरुषेयः कर्तॄणामभावात्, परमेश्वरस्य निःश्वासरूपः यथा मनुष्यादि प्राणिभ्यो निःश्वासः स्वयमेव जायते । अत एव श्वासोच्छ्वास गतेः अजपा गायत्रीत्युच्यते । एवमेवेश्वरनिःश्वासरूप इति । ''अस्य महतो भूतस्य निःश्वसितमेतद्यदृग्वेदो यजुर्वेदः सामवेदोऽथर्वांगिरसः (बृ.उ. 2-4-10) वेदे एव नारायणर्षिदर्शने ।

तस्माद्यज्ञात्सर्वहुतः ऋचः सामानि जज्ञिरे ।
छन्दांसि जज्ञिरे तस्माद्यजुस्तस्मादजायत ॥ (ऋ.10.90.9)

अत्र छन्दांसि इत्यनेनाथर्ववेदो ग्राह्य इति बहवः । तथा च, यस्मादृचो अपातक्षन् यजुर्यस्मादपाकषत्। सामानि यस्य लोमान्यथर्वांगिरसो मुखं स्कं भं तं ब्रूहि कतमः स्वे देव सः अथर्व 10-7-20) ऋग्वेदे विरूपर्षिदर्शनेऽपि।

तस्मै नूनमभिद्यवे वाचा विरूपनित्यया ।
वृष्णे चोदस्वसुष्टुतिम् ।
(ऋ.8.8.75) तै.सं., 2-6-11-2 म.भा.शां.223. अध्याये

अनादि निधना नित्या वागुत्सृष्टा स्वयंभुवा ।
आदौ वेदमयी दिव्या यतः सर्वाः प्रवृत्तयः ॥

नित्यसिद्धं जगतोऽपेक्षया प्राचीनं वेदमेवानुध्याय सृष्टिकर्ता स्वकार्यं करोतीति मनुरपि प्रतिपादयति प्रथमाध्याये मनुस्मृतौ,

सर्वेषां तु स नामानि कर्माणि च पृथक् पृथक् ।
वेदशब्देभ्य एवादौ पृथक् संस्थाश्च निर्ममे ॥

युगान्तेऽन्तर्हितान् वेदान् सेतिहासान् महर्षयः ।
लेभिरे तपसा पूर्वमनुज्ञाताः स्वयंभुवा ॥

ऋग्वेदे तावत् ''नासदासीन्नो सदासीत्तदानीं, इति ''एकं सद्विप्रा बहुधा वदन्ति (ऋ.1-164-46) इति सद्रूपं ब्रह्म यन्निगदितं तदपि नोसदासीदिति वचनेन परमात्मनः पूर्वमपि सत्त्वेन स्वस्य प्राथम्यं कथयति वेदः ।

यावद्ब्रह्म विष्ठितं तावती वाक् (ऋ.10.114-8)
वागक्षरं प्रथमजा ऋतस्य । वेदानां माताऽमृतस्य नाभिः ।
सा नो जुषाणो प यज्ञमागात् । अवन्ती देवी सुहवा मे अस्तु ॥
वाचं देवा उपजीवन्ति विश्वे । वाचं गन्धर्वाः पशवौ मनुष्याः ।
वाचीमा विश्वा भुवनान्यर्पिता । सा नो हवं जुषतामिन्द्रपत्नी ॥

(मैत्रायणीय संहिता)

आचार्यैरपि स्वकीये ब्रह्मसूत्रभाष्ये -

‘‘शास्त्रयोनित्वात्, इत्यत्र ‘‘महतः ऋग्वेदादेः शास्त्रस्य अनेकविधास्थानोपबृंहितस्य प्रदीपवत् सर्वार्थाविद्योतिनः सर्वज्ञकल्पस्य योनिः कारणं ब्रह्म, इत्यादि ब्रह्मकारणत्वं वेदानां समर्थितम् । अथवा ‘‘यथोक्तं ऋग्वेदादि शास्त्रं योनिः कारणं प्रमाणं तस्य ब्रह्मणो यथावत्स्वरूपाधिगमे, शास्त्रादेव प्रमाणात् जगतो जन्मादिकारणं ब्रह्म अधिगम्यते इत्यभिप्रायः ।

वेदेऽपि अदितेर्दक्षौ अजायत दक्षाद्वदितिः परि। (ऋ.10.72.4) इत्यत्र ध्वनितमेतत्, पूर्वोक्तयों र्वागक्षरं, इति मन्त्रद्वययोर्भावः ।

ऋचो अक्षरे परमे व्योमन् यस्मिन्देवा अधिविश्वे निषेदुः ।
यस्तन्न वेद किमृचा करिष्यति य इत्तद्विदुस्त इमे समासते ॥ (ऋ.1.164-38)

अस्मिन्नेवार्थेः

प्र नूनं ब्रह्मणस्पतिर्मंत्रं वदत्युक्थ्यम् ।
यस्मिन्निन्द्रो वरुणो मित्रो अर्युमा देवा ओकांसि चक्रिरे ॥ (ऋ.1.40-5)

ओकांसि (गृहाणीत्यर्थः) मंत्रं वदतीत्याह,.तन्मंत्रं किमित्याकांक्षायाम्

अहैबुध्निय मन्त्रं मे गोपाय । यमृषय स्त्रयी विदा विदुः ।
ऋचः सामानि यजूश्रषि । सा हि श्रीरमृता सताम् ॥ यजुः तै.ब्रा.1.2

इति वेदत्रयमेव, आंभृणी वागप्याह ।

अहं रुद्रेभिर्वसुभिश्चराम्यहमादित्यै रुत विश्वदेवैः ।
अहमेव वात इव प्रवाम्यारभमाणा भुवनानि विश्वा ।
परोदिंना पर एना पृथिव्यैतावती महिना संबभूव ॥ ऋ.10-125

अनेन वाचीमा विश्वा भुवनान्यर्पिता, वाचि विश्वानि एतानि भुवनान्यर्पितानीति संगच्छते । सा वेदवागेव, इतिहासपुराणान्यपि तस्या उपबृंहणायैवेति व्यासमहर्षिभिः,

इतिहासपुराणाभ्यां वेदं समुपबृंहयेत् ।
बिभेत्यल्पश्रुताद्वेदो मामयं प्रहरेदिति ॥

महाभारते आदिपर्वणि तथा च,

धर्मे चार्थे च कामे च मोक्षे च भरतर्षभ ।
यदिहास्ति तदन्यत्र यन्नेहास्ति न तत् क्वचित् ॥ म.भा.आदि.62.53

ते एव,

सर्वेविदुर्वेदविदो वेदे सर्वं प्रतिष्ठितम्।
वेदे निष्ठा हि सर्वस्य यद्यदस्ति च नास्ति च ।।

म.भा.शां. 270-43

पुरुषार्थ चतुष्टयं वेदे -
धर्मः -

धर्मं जिज्ञासमानानां प्रमाणं परमं श्रुतिः
वेदप्रणिहितो धर्मोह्यधर्मस्तद्विपर्ययः ।।
श्रुतिस्मृतिपुराणानां विरोधो यत्र दृश्यते।
तत्र श्रौतं प्रमाणं स्यात्तयोर्द्वैधे स्मृतिर्वरा ।।
सर्वथा वेद एवासौ सर्वधर्मप्रमाणकः ।
तेनाविरुद्धं यत्किंचित् तत्प्रमाणं न चान्यथा ।।

''यज्ञेन यज्ञमयजन्त देवा रतानि धर्माणि प्रथामा न्यासन्। ऋ.1.164-50 धर्माणि कर्माणि इत्यर्थः ''श्रेष्ठतमाय कर्मणे, कृ.य.1. तद्ब्राह्मणे ''यज्ञो हि श्रेष्ठतमं कर्म, इति, स अनेकविधस्तत्र तत्र प्रपञ्चितः। ''वेदा हि यज्ञार्थमभिप्रवृत्ताः (लगधज्योतिषे) तत्राग्नेः प्राधान्यम्।

अतो वेदारंभः -

अग्निमीळे पुरोहितं
यज्ञस्य देवमृत्विजजम्
होतारं रत्नधातमम्। ऋ. 1-1-1

वेदो ब्रवीति। उद्बुध्यध्वं समनसः सखायः समग्निमिन्ध्वं बहवः सनीळाः। ऋ.10.101-1, यच्चिद्धि शाश्वता वना देवं देवं यजामहे। त्वे इद्धूयते हविः। ऋ. 1.26.6
इति सर्वेषां देवानां तत्रैव हवनं विहितम्। तथा प्रत्यक्षस्य सूर्यस्यापि
अग्नौ मित्राय हवि राजुहोत (ऋ.3.59-5)

अग्नौ प्रास्ताहुतिः सम्यगादित्यमुपतिष्ठते।
आदित्याजायते वृष्टिर्वृष्टे रन्नं ततः प्रजाः ।।



मनु उपासना योगश्च

अर्चत प्रार्चत (ऋ8.67-8) इन्द्रमर्चयथाविदे

इत्यादिना विहितः।

युञ्जतेमन उत युञ्जते धियो विप्रो विप्रस्य बृहतो विपश्चितः।

विटौत्रादधे वयुनावि देकइन्मही देवस्य सवितुः परिष्टुतिः। (ऋ.1.81-1)

योगै योगे तवस्तरं वाजे वाजे हवामहे। सखाय इन्द्रमूतयै॥ (ऋ.1-30-7) साम 163.

ज्ञानं मोक्षसाधनम्, तदुपनिषद्रूपेण वेदे एव।

उद्यन्तद्येति मया लिखित एषा वेदोपनिषदस्मिन्प्रबन्धे द्रष्टव्यः, संक्षेपत इदानीं लिख्यते, उपतिषन्नाम, एकस्मै शुश्रूषवे एकेन वक्तव्यमिति गुह्योपनिषदुच्यते। सूत्र्यते तथा आरण्यके ऐतरेये, ''द्व्य्येव एक एकस्मै प्रब्रूयादिति हस्माह जातूकर्ण्यो न वत्से न तृतीय इति। अन्योऽर्थः उपेत्यनियममुक्ता प्रसाद्यते उपदिश्यत इत्यर्थः।

असत्युषत्येकः श्रोता दक्षिणतो निषीदेति प्रातिशाख्ये दर्शनात् एवं सर्वत्र।

1) रोगघ्नो विषघ्नश्चोपनिषत्

उदुत्यं सत्पोना सौर्यं नवाद्या गायत्र्योन्त्यस्तृयो रोगघ्न उपनिषदंत्योऽर्धर्चो द्विषघ्नः (का. सर्वानुक्रमणी) उद्यन्नद्यमित्रमह (ऋ.1-50-10-12)

